
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :201 | ఖమ్మం | సోమవారం సెప్టెంబర్ 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఆరునూరైనా
# బీసీలకు 42% రిజర్వేషన్లు

బలహీన వర్గాలకు న్యాయం చేస్తం

బీఆర్ఎస్ తెచ్చిన చట్టాలే గుదిబండగా మారినయ్
గవర్నర్, మాజీ సీఎం సాన్నిహిత్యంతోనే బిల్లులు ఆగాయి
దమ్ముంటే కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మని చెప్పండి
సభకు వచ్చి సలహాలు ఇస్తే పెద్దరికం నిలిచేది కదా

**కల్వకుంట్ల కాదు.. కల్వకుంట**

ఎవరినీ కలవనీయకుంట చూసే కుటుంబం అది
మున్సిపల్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది.

## ఇక మనం పోటీదారులం కాదు,
# భాగస్వాములం...

## ఎస్‌సీవో వేదికగా స్పష్టం చేసిన మోదీ, జిన్‌పింగ్

- సమస్యను సహేతుకంగా తేల్చుకుందాం
- సరిహద్దు సమస్య మన బంధానికి అడ్డురావొద్దు
- ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెంచుకుందాం
- శత్రువుల్లా కాదు.. అభివృద్ధి భాగస్వాములుగా రాజకీయ, వ్యూహాత్మక కోణంలో సాగుదాం
- ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నిర్ణయం
- డ్రాగన్, ఏనుగు కలిసి డ్యాన్స్ చేయాలి: జిన్‌పింగ్
- వచ్చే ఏడాది భారత్‌లో జరిగే బ్రిక్స్ సదస్సుకు రావాలని జిన్‌పింగ్‌కు మోదీ ఆహ్వానం
- బ్రిక్స్ అధ్యక్షత కోసం భారత్‌కు జిన్‌పింగ్ మద్దతు



భారత్, చైనా మధ్య సరిహద్దు వివాదాలకు సహేతుకమైన, పరస్పర అంగీకారంతో కూడిన పరిష్కారం కనుగొనేందుకు కృషి చేయాలని ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నిర్ణయానికి వచ్చారు. ఇరుదేశాల వాణిజ్య బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే చర్యలపై అంగీకారానికి వచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య అస్థిరత నెలకొన్న సమయంలో మోదీ, జిన్‌పింగ్ భేటీలో వాణిజ్యంపై ప్రత్యేకంగా చర్చించడం ప్రాధాన్యం సంతరించుకుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లిన ప్రధాని మోదీ.. ఆదివారం జిన్‌పింగ్‌తో భేటీ అయి చర్చించారు. మోదీ, జిన్‌పింగ్ భేటీకి సంబంధించి విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. "ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను మరింత

వివరాలు 2లో..

## సెప్టెంబర్ 10 తర్వాత లోకల్ బాడీ ఎలక్షన్



హైదరాబాద్: సెప్టెంబర్ 10 తర్వాత లోకల్ బాడీ ఎలక్షన్ ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు .(ఆగస్టు 31) ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. 'లిల్లీపుట్ అని కవిత జగదీశ్ రెడ్డి పరువు తీసింది. నల్లగొండకు నీళ్లు రాకుండా ఎండబెట్టిండు. కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయాలి. కేంద్రం ఇవ్వకపోవడంతో ఇబ్బంది అవుతుంది. వరి విస్తీర్ణం పెరగడం వల్ల యూరియా వాడకం పెరిగింది. సెప్టెంబర్ 30 లోపు ఎలక్షన్ ముగుస్తుంది' అని తెలిపారు.
సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో ప్రభుత్వ ఆ దిశగా ముందుకెళ్తోంది. తెలంగాణ పంచయతీ రాజ్ చట్ట2018 సవరణ

వివరాలు 2లో..

## బురద జల్లేందుకే జస్టిస్ ఘోష్ నివేదిక



- కోర్టులో స్టే వస్తుందనే అత్యవసరంగా అసెంబ్లీలో పెట్టారు
- 650 పేజీల నివేదికపై అర గంటలో మాట్లాడాలా?
- మహారాష్ట్ర 152 మీటర్లకు ఒప్పుకోలేదు
- దానికితోడు నీళ్లు సరిపోవన్న కేంద్రం సూచనతో మేడిగడ్డకు మార్చాం
- కాళేశ్వరం నివేదికపై హరీశ్‌రావు

వివరాలు 2లో..

'ప్రభుత్వం ఆదరాబాదరాగా ఆదివారం అసెంబ్లీ పెట్టి జస్టిస్ ఘోష్ నివేదికను ప్రవేశపెట్టిందంటేనే బురద రాజకీయం చేయడానికని అర్థమవుతోంది..'అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కాళేశ్వరంపై రగడ

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్

- కాళేశ్వరం నివేదికపై చర్చలో తీవ్ర గందరగోళం
- జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను చించివేసిన బీఆర్ఎస్
- మాట్లాడే అవకాశం ఇవ్వలేదంటూ సభ నుంచి వాకౌట్
- బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్
- నివేదిక ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణ

వివరాలు 2లో..



## తాడిపత్రి గణేశ శోభాయాత్రలో ఉద్రిక్తత...
## జేసీ, కాకర్ల వర్గాల మధ్య రాళ్ల దాడి



- గణేష్ శోభాయాత్ర వేళ బయటపడ్డ విభేదాలు
- కాకర్ల వర్గీయుల గణేశ్ విగ్రహం నిదానంగా వెళుతుండడంపై జేసీ ఆగ్రహం
- వేగంగా వెళ్లాలని సూచన
- ఇరువర్గాల మధ్య ఘర్షణ

వివరాలు 2లో..

## సెప్టెంబరులోనూ...
# దంచి కొట్టుడే

### వరుస అల్పపీడనాలు.. విస్తారంగా వానలు



బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలతో పాటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత తొలి రెండు నెలల్లో రాష్ట్రంలో చెప్పుకోదగ్గ వర్షాలు కురవలేదు.

వివరాలు 2లో..

## జగన్‌కు సుదర్శన్ రెడ్డి ఫోన్..

- ఉపరాష్ట్రపతి ఎన్నికలు
- మద్దతు కోరిన విపక్ష అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి
- ఎన్డీయే నాయకులకు ముందే మాట ఇచ్చేశానన్న జగన్



వివరాలు 2లో..

# బీసీ బిల్లులకు జై

### 42% రిజర్వేషన్ బిల్లులకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం
### మరో మూడింటికి సైతం..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% రిజర్వేషన్ల పరిమితి నిబంధనను ఎత్తివేస్తూ.. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పురపాలక చట్ట సవరణ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు రాష్ట్ర శాసనసభ

వివరాలు 2లో..



## జగన్‌కు సుదర్శన్ రెడ్డి ఫోన్..

ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగవంతమయ్యాయి. ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఫోన్ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన జగన్‌ను కోరారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థనకు జగన్ సున్నితంగా బదులిచ్చారు. ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించకముందే ఎన్డీయే నాయకులు తనను సంప్రదించారని, వారికి మద్దతు ఇస్తామని మాట ఇచ్చామని జగన్ వివరించారు. ఈ కారణంగా ఇప్పుడు మీకు (సుదర్శన్ రెడ్డికి) మద్దతు ఇవ్వలేకపోతున్నామని స్పష్టం చేశారు. అయితే, న్యాయమూర్తిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి దేశానికి, ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని, ఆయనపై తనకు వ్యక్తిగతంగా

అపారమైన గౌరవం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తన నిర్ణయాన్ని మరోవిధంగా భావించవద్దని జగన్ విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరంపై రగడ

తెలంగాణ శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన చర్చ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కాళేశ్వరం నివేదికపై చర్చ జరుగుతున్న సమయంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ సభ్యులు ఆరోపించారు. స్పీకర్ మైక్ ఇవ్వకపోవడంతో గంటన్నర పాటు వేచి చూశామని, అయినా అవకాశం రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొందరు సభ్యులు ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను చించివేసి నిరసన తెలిపారు. సభ లాబీల్లో భారీ సంఖ్యలో మార్షల్స్‌ను మోహరించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో సమావేశమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. సభ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా వారు తమ నిరసనను కొనసాగించారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. సభలో కాగితాలు చించివేయడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. కాళేశ్వరం నివేదికలోని వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకే బీఆర్ఎస్ ఇలా ప్రవర్తిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులు సభా నియమాలను గౌరవించాలని ఆయన సూచించారు.

## ఆరునూరైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ సమావేశాల రెండో రోజున ప్రభుత్వం ఈ రెండు బిల్లులను సభ ముందుకు తెచ్చింది. స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం కోటా కల్పించడమే ఈ బిల్లుల ముఖ్య ఉద్దేశం. చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన పంచాయతీరాజ్ చట్టం-2018, మున్సిపాలిటీల చట్టం-2019 వల్లే రిజర్వేషన్లు 50 శాతానికి మించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీల సాధికారతకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

మరోవైపు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి నిజాయతీ లేదని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం మార్చిలో ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందడానికి ఢిల్లీకి అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ అంశంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.

ఈ ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, కులగణన సర్వే నిర్వహించామని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగానే మార్చిలో రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపామని, అవి గత ఐదు నెలలుగా రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈలోగా ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రయత్నిస్తే, ప్రతిపక్షం గవర్నర్‌ను ప్రభావితం చేసి అడ్డుకుందని ఆరోపించారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోసం ఐదుసార్లు లేఖలు రాసినా స్పందన లేదని, అపాయింట్‌మెంట్ ఇప్పించేందుకు సాయం చేయాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్‌ను కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## బురద జల్లేందుకే జస్టిస్ ఘోష్ నివేదిక

- మొదటి పేజి తరువాయి

'కాంగ్రెస్ తొలి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తూ వచ్చింది. రాజకీయ కక్ష సాధించేందుకు నివేదికను వాడుకుంటోంది. 650 పేజీల నివేదికపై అరగంటలో మాట్లాడమంటున్నారు. కనీసం రెండు గంటలు అవసరం. నాలుగు రోజులైనా మాట్లాడగలను. నివేదికలోని ఒక్కో పేజీకి, ఒక్కో అక్షరానికి సమాధానం చెబుతా. నిజానిజాలు ప్రజలకు తెలియాలి' అని భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై శాసనసభలో ఆదివారం జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకవైపు వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. యూరియా కోసం రైతులు నానా కష్టాలు పడుతుంటే.. వాటిపై కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వం రాజకీయ ఆయుధంగా వాడుకుంటోందని విమర్శించారు. న్యాయ కమిషన్ నిష్పక్షపాతంగా విచారణ జరపలేదని ఆరోపించారు. కమిషన్స్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952 కింద తనకు, కేసీఆర్‌కు, ఇతరులకు సెక్షన్ 8బి కింద కమిషన్ నోటీసులు ఇవ్వలేదని కోర్టుకు వెళ్లామన్నారు. ఏ క్షణంలోనైనా స్టే వస్తుందని ఊహించే ఇప్పటికిప్పుడు నివేదికను పెట్టిందని విమర్శించారు.

**లోపం ఏర్పడకముందే ప్రచారం ప్రారంభించారు..**

"మేడిగడ్డ వద్ద లోపం ఏర్పడకముందే కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుపై దుష్ప్రచారం ప్రారంభించింది. అధికారంలోకి రాగానే విచారణ జరుపుతామని ముందు నుంచే చెప్పింది. అందులో భాగంగా రాజకీయ కక్షకు దిగుతోంది. గతంలోనూ దేశంలో ఇందిరాగాంధీ, జయలలిత, ఎల్‌కే అద్వాణీ తదితర కేసుల్లో సెక్షన్ 8బి కింద నోటీసులు ఇవ్వలేదని కోర్టు కొట్టివేసింది. కమిషన్ నివేదిక కోర్టు ముందు నిలబడదు. తొలుత తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత కట్టాలని అన్ని ప్రయత్నాలు చేశాం. అందుకే 8 నెలల్లో రూ.6,100 కోట్లు ఖర్చు చేశాం. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవని కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) 2015 ఫిబ్రవరి 18న చెప్పింది. నేను మంత్రిగా మహారాష్ట్ర వెళ్లాను. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడుంది. 152 మీటర్లకు అనుమతి ఇవ్వాలని అడిగినా వారు అంగీకరించలేదు. కొత్తగా భాజపా ప్రభుత్వం ఏర్పడితే వెళ్లి అడిగినా కుదరదన్నారు.. స్వయంగా కేసీఆర్ కూడా మహారాష్ట్ర వెళ్లారు. మహారాష్ట్ర అభ్యంతరం.. నీరు లేమి... తదితర కారణాలతో స్థలం మార్చాం. మంత్రి పొంగులేటి చెబుతున్నట్లు ఇది 25 రోజుల్లో తీసుకున్న నిర్ణయం కాదు. స్థలం మార్చినప్పుడు మంత్రి జూపల్లి కూడా క్యాబినెట్‌లో ఉన్నారు. మేడిగడ్డ వద్ద అదనంగా నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని జూపల్లి ప్రశ్నిస్తున్నారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు...116 కి.మీ దూరముంది. పలు వాగుల నుంచి వచ్చి నీళ్లు కలుస్తాయి.

**మసిపూసి మారేడుకాయ చేయడంలో సీఎం సిద్ధహస్తులు..**

మసిపూసి మారేడుకాయ చేయడంలో సీఎం సిద్ధహస్తులు. కేంద్ర ప్రభుత్వం రాసిన లేఖలో సీఎం పేజీ 1 మాత్రమే చదివారు. నేను 3వ పేజీ చదువుతా. మూడో పేజీ చదవలేదు కాబట్టే కమిషన్ తప్పుడు నివేదిక ఇచ్చింది. తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు సీఎం క్షమాపణ చెప్పాలి. కేంద్ర మంత్రి రాసిన లేఖలో 2004 నాటి వరకు మాత్రమే జలాల సమాచారం ఉందని, 2013 వరకు పంపాలన్నారు. దాన్ని పంపాం. మళ్లీ 2015 మార్చిలో సీడబ్ల్యూసీ లేఖ రాసింది. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటిలో పై రాష్ట్రాలు 65 టీఎంసీలు వాడుకుంటాయి. అందువల్ల అక్కడ తెలంగాణకు తక్కువ నీరుంటుందని చెప్పింది. దానికితోడు అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌కు కూడా మహారాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. 152 మీటర్లకు ఒప్పుకోబోమని చెప్పింది.

నీళ్లు లేకే మార్చారని నిపుణులు చెప్పారు..విశ్రాంత ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను తొక్కిపెట్టారని ఆరోపిస్తున్నారు. కమిషన్ ముందు వారు నాపై ఆరోపణలు చేశారని చెబుతున్న దాంట్లో వాస్తవం లేదు. వారు కమిషన్‌కు రాత పూర్వకంగా చెప్పిన దాన్ని నేను తెప్పించాను. నీళ్లు లేకపోవడం వల్లే మార్చారని నిపుణుల కమిటీ కమిషన్‌కు చెప్పింది. 2007, 08లో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం 28 ప్యాకేజీలుగా టెండర్లు పిలిచారు. 2010లో డీపీఆర్ వచ్చింది. మహారాష్ట్ర అనుమతి లేదు. సీడబ్ల్యూసీ అనుమతులు లేవు కదా? అయినా మీరు ఎలా టెండర్లు పిలిచారు? మేడిగడ్డకు ఒక నీతి.. పోలవరానికి మరో నీతా?పోలవరం ప్రాజెక్టు ఐదుసార్లు కొట్టుకుపోయింది. అక్కడికి ఎన్డీఎస్ఏకు వెళ్లలేదు. ఎస్సెల్బీసీ, సుంకిశాల, వట్టెం పంపుహౌస్, పెద్దవాగు కొట్టుకుపోయినపుడు అక్కడికి ఎందుకు రాలేదు? ప్రభుత్వం ఎందుకు కమిషన్లు వేయలేదు? ఒక్క మేడిగడ్డపైనే కక్ష కడుతున్నారు. ఎన్డీఎస్ఏ బిల్లు పార్లమెంటులో వచ్చినప్పుడు ఆ రోజు ఎంపీగా ఉన్న ప్రస్తుత మంత్రి ఉత్తమ్ వ్యతిరేకించారు. ఇప్పుడు గొప్పదని చెబుతున్నారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

# ఇక మనం పోటీదారులం కాదు, భాగస్వాములం...

-మొదటిపేజీ తరువాయి

పెంచేందుకు, వాణిజ్య లోటును తగ్గించే దిశగా చర్యలు తీసుకునేందుకు ఇరువురు నేతలు అంగీకరించారు. ఉగ్రవాద నిర్మూలన, సహేతుక వాణిజ్యం అంశాలపై అంతర్జాతీయ వేదికలపై పరస్పర అవగాహనతో వ్యవహరించాలనే నిర్ణయానికి వచ్చారు. ప్రపంచ వాణిజ్యంలో స్థిరత్వాన్ని తీసుకురావడంలో ఇరుదేశాల పాత్ర కీలకమని గుర్తించారు. ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను విస్తరించడానికి రాజకీయ, వ్యూహాత్మక కోణంలో ముందుకు సాగాల్సిన అవసరంపై ప్రత్యేకంగా చర్చించారు. భారత్-చైనా శత్రువులు కాదని.. అభివృద్ధి భాగస్వాములని మోదీ, జిన్‌పింగ్ పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న భిన్నాభిప్రాయాలు వివాదాలుగా మారవద్దని పేర్కొన్నారు. ఇరుదేశాల ప్రజల మధ్య బంధాలను బలోపేతం చేయడానికి వీలుగా.. నేరుగా విమాన సర్వీసుల పునరుద్ధరణ, వీసా ప్రక్రియ సరళతరం చేయడం, పర్యాటక వీసాల జారీ, మానస సరోవర్ యాత్ర పునః ప్రారంభం వంటి చర్యలపై దృష్టిసారించాలని నిర్ణయించారు. ఇరు దేశాల సరిహద్దుల్లో సైన్యాలను వెనక్కితీసుకోవడం, ఉద్రిక్తలను తగ్గించేందుకు తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు" అని విదేశాంగ శాఖ తెలిపింది.

**శాంతి, స్థిరత్వం ముఖ్యం: మోదీ**

భారత్-చైనా సంబంధాలు బలోపేతం కావాలంటే.. సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా మోదీ స్పష్టం చేశారు. పరస్పర నమ్మకం, గౌరవం ఆధారంగా ఇరుదేశాల సంబంధాలను ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ కట్టుబడి ఉందని వివరించారు. భారత్, చైనా వ్యూహాత్మక స్వావలంబన పొందిన దేశాలని, ఈ రెండింటి మధ్య సంబంధాలను మూడో దేశం కోణంలో చూడొద్దని భేటీలో స్పష్టం చేశారు. భారత్, చైనా మధ్య సహకారం 280 కోట్ల మంది ప్రయోజనాలకు సంబంధించినదని.. ఇది ప్రపంచ మానవాళి సంక్షేమానికి మార్గం వేస్తుందని పేర్కొన్నారు.

**ప్రత్యర్థులం కాదు..భాగస్వాములం: జిన్‌పింగ్**

భారత్, చైనా స్నేహితులుగా ఉండటమే సరైన ఎంపిక అని.. సరిహద్దు సమస్యలు ఇరుదేశాల బంధాలను ప్రభావితం చేయవద్దని ప్రధాని మోదీతో జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఇరుగుపొరుగు దేశాలుగా, ఒకరి విజయానికి మరొకరు తోడ్పడే భాగస్వాములుగా ఉండాలని.. డ్రాగన్ (చైనా చిహ్నం), ఏనుగు (భారత చిహ్నం) కలసి నృత్యం చేయాలని వ్యాఖ్యానించారు. భారత్, చైనా ప్రత్యర్థులు కావని, సహకార భాగస్వాములని అభివర్ణించారు. ట్రంప్ ఏకపక్ష విధానాలను పరోక్షంగా విమర్శిస్తూ.. బహుళ ధ్రువ ప్రపంచం కోసం, అంతర్జాతీయ సంబంధాల్లో మరింత ప్రజాస్వామ్యం కోసం, ఆసియాలో, ప్రపంచంలో శాంతిని నెలకొల్పేందుకు భారత్, చైనా కలసి పనిచేయాలని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నాయని, శతాబ్దానికోసారి జరిగే మార్పులు వస్తున్నాయని చెప్పారు. కాగా, ఎస్‌ఈవోకు చైనా అధ్యక్షత వహించడం, టియాంజిన్‌లో సదస్సు నిర్వహణపై ప్రధాని మోదీ హర్షం

వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు రావాల్సిందిగా షీ జిన్‌పింగ్‌ను ఆహ్వానించారు. ఈ పర్యటనలో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీ సభ్యుడు కాయ్ ఖితో కూడా ప్రధాని మోదీ భేటీ అయ్యారు.

**బ్రిక్స్ దేశాలపై ఆంక్షలను ఖండిస్తున్నాం: పుతిన్**

భారత్, రష్యా, చైనా సహా పది దేశాలతో కూడిన బ్రిక్స్ కూటమికి వ్యతిరేకంగా అమెరికా చేపడుతున్న చర్యలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ మండిపడ్డారు. ఎస్‌సీవో సదస్సులో పాల్గొనేందుకు టియాంజిన్‌కు వచ్చిన ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. బ్రిక్స్ దేశాల సామాజిక ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీసేలా విధిస్తున్న వివక్షాపూరిత ఆంక్షలను రష్యా, చైనా ఉమ్మడిగా ఖండిస్తున్నాయని చెప్పారు. అమెరికా ఆధిపత్యం వహిస్తున్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ)లను పునర్వ్యవస్థీకరించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలుపుతున్నామన్నారు. కొత్త ఆర్థిక వ్యవస్థలలో నిజమైన సమానత్వం, పారదర్శకత అవసరమని స్పష్టం చేశారు. కాగా, ఎస్‌ఈవో సదస్సుకు హాజరైన పుతిన్‌తో ప్రధాని మోదీ సోమవారం భేటీకానున్నారు.

# బీసీ బిల్లులకు జై

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. వీటితోపాటు మరో 3 బిల్లులనూ సభ ఆమోదించింది. పురపాలక చట్ట సవరణ బిల్లును శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆ శాఖ మంత్రి సీతక్క ప్రవేశపెట్టారు. ఈ బిల్లులకు కాంగ్రెస్‌తోపాటు భారత రాష్ట్ర సమితి, భాజపా, మజ్లిస్, సీపీఐలు మద్దతు తెలిపాయి. అలాగే సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు.. ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణపై.. తెలంగాణ పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, అల్లోపతిక్ ప్రైవేట్ వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ) చట్టాన్ని రద్దుచేసే బిల్లులకు సైతం సభ ఆమోదం తెలిపింది. బిల్లుల ఆమోదం సందర్భంగా సభలో పలువురు మంత్రులు, వివిధ పార్టీలకు చెందిన సభ్యులు మాట్లాడారు.

**విప్లవాత్మక నిర్ణయమిది: మంత్రి శ్రీధర్‌బాబు**

"ఏ ప్రభుత్వం చేయలేని విధంగా పురపాలకశాఖ పరిధిలోని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలుచేయాలని సంకల్పించాం. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 42% కల్పించేందుకు కార్యాచరణ చేపట్టాం. ఇది విప్లవాత్మకమైన నిర్ణయం. శాస్త్రీయంగా నియమించిన కమిషన్ చేసిన సిఫార్సుల మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని.. దీనికోసం తెలంగాణ పురపాలక చట్టం-2019 నిబంధనలను సవరించాలని నిర్ణయించాం"

**ఆ తప్పును సరిదిద్దేందుకే..: మంత్రి సీతక్క**

"గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లను 50 శాతానికి కుదిస్తూ 2018 పంచాయతీరాజ్ చట్టం తెచ్చింది. ఇలా ఏ రాష్ట్రంలోనూ లేదు. దీంతో బీసీలు తీవ్రంగా నష్టపోయారు. ఆ తప్పును సరిదిద్దేందుకు.. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గతంలో బీసీ రిజర్వేషన్లను రేవంత్‌రెడ్డి బంధువు అడ్డుకుంటున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎవరో కోర్టుకి వెళితే దాన్ని సీఎంకు అంటగట్టడం భావ్యంకాదు" అని మంత్రి సీతక్క అన్నారు. "రాబోయే తరాలకుకూడా మంచి చేయాలనేది మా ప్రభుత్వ ఆలోచన. రానున్నరోజుల్లో అన్నింటిలో బీసీలకు 42% రిజర్వేషన్లు రావాలి" అని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

**వివాదాలు తలెత్తకుండా చూడాలి: గంగుల కమలాకర్, భారత రాష్ట్ర సమితి**

"బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మేం చేసిన సూచనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. శాస్త్రీయంగా రిజర్వేషన్లు చేసిన తమిళనాడు కేంద్రం నుంచి ఆమోదం పొంది అమలు చేసుకుంటుండగా.. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లు అశాస్త్రీయంగా చేయడంతో అమలు చేయలేకపోయాయి. బీసీలను మోసంచేసే ప్రయత్నం వద్దు. ఆలస్యమైనా రాజ్యాంగ సవరణతో పకడ్బందీగా బీసీ రిజర్వేషన్లు అమలుచేస్తే ఇబ్బందులు రావు"

**గవర్నర్ వెంటనే ఆమోదించాలి: కూనంనేని సాంబశివరావు, సీపీఐ**

"బీసీలకు 42% రిజర్వేషన్లు అనేది విప్లవాత్మకమైన ముందడుగు. దీనికి సీపీఐ పూర్తిగా మద్దతిస్తోంది. భాజపా, భారత రాష్ట్ర సమితినేతలు

ఒకవైపు మద్దతు ఇస్తూనే పార్లమెంటులో తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చకపోతే బిల్లు చట్టరూపం దాల్చదంటున్నారు. గతంలో జయలలిత పోరాటం చేయడంవల్లే రిజర్వేషన్లకు పీవీ అంగీకరించారు. ఇక్కడ అన్ని పార్టీలు కలిసి పోరాడాలి. గవర్నర్ ఈ బిల్లులను వెంటనే ఆమోదించాలి"

# సెప్టెంబరులోనూ... దంచి కొట్టుడే

-మొదటిపేజీ తరువాయి

ఆ లోటు పూడ్చేందుకు గత నెలలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. సెప్టెంబరులోనూ అదే పరిస్థితి కొనసాగుతుందని, ప్రభుత్వం అప్రమత్తం కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురిశాయి. గతంలో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసేవి. వాతావరణ మార్పులతో వాయుగుండం తరహాలో వర్షపాతం నమోదవుతోంది.

**ఏపీ తీరం వైపే..**

ఈ నెలలో ఉత్తర కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమెరికాకు చెందిన నోవా మోడల్ అంచనా వేస్తోంది. తొలి వారంలో ఉత్తర కోస్తా, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 30 సెం.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశముందని సూచిస్తోంది. 'సాధారణంగా సెప్టెంబరులో ఏర్పడిన అల్పపీడనాలు ఒడిశా వైపు వెళ్తుంటాయి. వాతావరణ మార్పుల ప్రభావంతో అవి దిశ మార్చుకుని ఏపీ తీరం రావచ్చు. ఈ నెలలో ఏర్పడే అల్పపీడనాలు వాయుగుండాలుగా మారతాయి. ఇవి విశాఖ పరిసరాల్లో తీరం దాటేందుకు 60 శాతం అవకాశముంది' అని విశాఖకు చెందిన వాతావరణ నిపుణుడు ఆచార్య భానుకుమార్ తెలిపారు.

**మూడు రోజుల పాటు వానలు**

రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొన్నాయి. తీరం వెంబడి గంటకు 40-60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీయొచ్చని, బుధవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి. సాయంత్రం 6 గంటల వరకు అత్యధికంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగలలో 70.5 మి.మీ. వర్షపాతం నమోదైంది.

**దేశవ్యాప్తంగానూ వర్షాలే..**

సెప్టెంబరులో దేశవ్యాప్తంగా సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం

(ఐఎండీ) అంచనా వేసింది. నెలవారీ సగటు వర్షపాతం దీర్ఘకాలిక సగటు 137.9 మి.మీ. కంటే 109 శాతం అధికంగా ఉంటుందని తెలిపింది. ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు ముంచెత్తడం, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉంటుందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు.

# సెప్టెంబర్ 10 తర్వాత లోకల్ బాడీ ఎలక్షన్

- మొదటి పేజి తరువాయి

చేసిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది.

**నాడు ఎస్టీలకు ఇచ్చినట్టే..**

ప్రస్తుతం విద్యా, ఉద్యోగాల్లో రాష్ట్రంలో ఎస్సీలకు 15%, ఎస్టీలకు 10%, బీసీలకు 29%, ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం చొప్పున రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్లు 64 శాతం అమలవుతున్నాయి. గతంలో ఎస్టీల రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపగా.. దాన్ని రాష్ట్రపతికి పంపారు. అక్కడ ఆమోదం లభించకపోయినా నాటి బీఆర్ఎస్?ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చింది.

అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) ప్రకారం జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండేలా 105వ రాజ్యాంగ సవరణ ద్వారా 342(ఎ) ఆర్టికల్‌లో మార్పు చేశారు. దీంతో రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే జీవోకు కేంద్రం ఆమోదం అవసరం లేదు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల పెంపు సాధ్యమైందనే వాదన కూడా ఉన్నది. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ ప్రభుత్వం అలాగే చేయనుంది.

# ధన్యజీవి,సూర్యం,దొండపాటి




**కొనిజర్ల ఆగస్టు 31సీ కే న్యూస్:**సిపిఐ నాయకుడు నిస్వార్థ పరుడు అమరజీవి వసుమతి సూర్యం ధన్యజీవుడని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు శనివారం తనికెళ్ల సిపిఐ కార్యాలయంలో, కనపర్తి విష్ణుమూర్తి, అధ్యక్షులు జరిగిన పసుమర్తి,సూర్యం గారి వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాడిన సూర్యం ప్రజల హృదయాల్లో శిరస్థాయిగా నిలిచారని వారు అన్నారు అమరవీరుల స్పూర్తితో సమస్యలపై సమరశీల పోరాటాలకు సమాహిత్వం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ సభలో ,సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు ,పాల్గొని మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సిపిఐ యోధులు చేసిన కృషి నేటికీ ఆదర్శంగానే నిలిచాయని వారు అన్నారు సిపిఐ బలోపేతానికి కార్యకర్తలు తమ కృషి బలంగా ఉండాలని అప్పుడే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని వారు పేర్కొన్నారు ,ఈ సభలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడల సీతారామయ్య ,సిపిఐ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు,,లేడు బోయిన గోపాలరావు కవిడ వీరభద్రం రైతు సంఘం గ్రామ కార్యదర్శి గుమ్మడేల్లి సైజేశ్వరరావు పెదమల్ల రత్తయ్య వీరయ్య పసుమర్తి శంకరరావు భాష నాగరాజు పిన్నం పుల్లయ్య బొడ్డు వీరయ్య దేరంగుల వీరభద్రం అంజయ్య, రామారావు ,మేకల మల్లికార్జున, పొట్లపల్లి సీతారాములు నాగేశ్వరరావు లాలయ్య వీరస్వామి నాగులు తదితరులు పాల్గొని సూరయ్య గారికి నివాళులర్పించారు

# మొగిలి పాకలో టిఆర్ఎస్ కార్యకర్తలు 12 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక.



**సి కె న్యూస్ వలిగొండమండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 30.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలోని మొగిలిపాక గ్రామంలో గత ప్రభుత్వం టిఆర్ఎస్ పాలకుల పనితీరు నచ్చక పలువురు మైనారిటీ సోదరులు మరియు (టి ఆర్ ఎస్) మాజీ వార్డు మెంబర్ షేక్ పాతిమ బీ గారు %ం౧% హైదర్ %ం౧% కమల్ సాబ్ %ం౧% రీజ్వన సద్దాం హుస్సేన్ మౌలబీ %ం౧% షేరీఫ్ సయ్యద్ ఖాదీర్ %ం౧% షెరీఫ్ సయ్యద్ అబ్దుల్ షేక్ హైదార్ %ం౧% నన్నే సాబ్ దాదపుగా 12 మంది సభ్యులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు స%శీ%క్షేమ పథకాలలో భాగంగా లబ్ధి పొంద్దుతున్నమని గత ప్రభుత్వంలో ఉరిలో ఉన్న చోటే మోటే నాయకుల మాటలు నమ్మి మోసపోయామని హర్షం వ్యక్తం చేస్తు ఈ రోజు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని రామచంద్ర రెడ్డి అధ్యర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చెరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య .కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తి రెడ్డి మహంఖాళీ సిద్ధయ్య చారీ యస అంజిరెడ్డి మొగిలిపాక పాపయ్య వెలిసోజు నరేందర్ చారీ మొగిలిపాక దేవయ్య జడిగె వెంకన్న మర్ల మల్లేశం కొండమీది సురేష్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మొగిలిపాక రాంబాబు. చెన్నారం మహేష్ మొగిలిపాక స్వామి మర్ల శ్రీశైలం .ఇతరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా కమిటీలు.

వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,**తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో దళిత జర్నలిస్టుల హక్కుల కొరకు ఏర్పాటుచేసిన దళిత జర్నలిస్టుల ముద్దుబిడ్డ దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోగు జాన్ ఆదేశాల మేరకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రలలో ఆయా జిల్లాలలో కమిటీలు వేయడం జరుగుతుందని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఒక ప్రకటనలొ తెలియజేసినారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న దళిత జర్నలిస్టులు అదరూ ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉన్నదని దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకై ప్రత్యేక చట్టం తేవాలని దళిత జర్నలిస్టులు ఆత్మగౌరవంగా బ్రతికే విధంగా మన హక్కులను సాధించుకొనుట కొరకు అందరం ఏకం కావాలని వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రతి ఒక్కరి కి అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని దళిత జర్నలిస్టులకు దళిత బంధు ప్లేసులో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద 12 లక్షలు మొదటి విడతగా దళిత జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రతి జిల్లాకు అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని పత్రిక నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని ప్రతి దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని దళిత జర్నలిస్టులు అకాల మరణం చెందితే పది లక్షల ఎక్స్రేషన్ కల్పించాలని ప్రతి దళిత జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించాలని దళిత జర్నలిస్టులకు నిరుద్యోగ భృతి 5000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం పదవ మహాసభ సెప్టెంబర్ 19 వ తారీకు రవీంద్ర భారతి హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్క దళిత జర్నలిస్టు లు ఈ మహాసభను విజయవంతం చేయాలని వారు కోరినారు. జిల్లాల కమిటీలో ఉండుటకు ఆసక్తిగల దళిత జర్నలిస్టులు సంప్రదించండి- 8096770066.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




GODAVARI FLOODS-2025

FAX/MAIL MESSAGE

TO : THE COLLECTOR & DISTRICT MAGISTRATE, BHADRADRI KOTHAGUDEM.

INFORM : THE PROJECT OFFICER, ITDA, BHADRACHALAM

FROM : THE SUB COLLECTOR BHADRACHALAM.

RC.NO. E/ 593 /2025, DATED. 31-08-2025 AT 08:54AM

GODAVARI FLOODS 2025(.) BHADRADRI KOTHAGUDEM DISTRICT(.) BHADRACHALAM DIVISION & MANDAL (.) THE PRESENT WATER LEVEL REACHED 48' FEET (FORTY EIGHT FEET) ON 31-08-2025 AT 08:54AM (.) SECOND WARNING ISSUED(.) FORECAST INDICATES FURTHER RISE (.) ALL THE FLOOD DUTY OFFICERS TAKE ACTION AS PER THE GODAVARI FLOOD MANUAL (.)

SUB COLLECTOR, BHADRACHALAM

COPY TO:
THE SUPERINTENDENT OF POLICE, BHADRADRI KOTHAGUDEM AND CIRCLE INSPECTOR (COMMUNICATIONS).
THE ASSISTANT SUPERINTENDENT OF POLICE, BHADRACHALAM.
THE REVENUE DIVISIONAL OFFICER, KOTHAGUDEM.
THE SUB-DIVISIONAL POLICE OFFICER, MANUGURU.
THE TAHSILDAR, CHARLA, DUMMUGUDEM, BHADRACHALAM, PINAPAKA, MANUGURU, ASWAPURAM, BURGAMPAD,
THE DISTRICT PUBLIC RELATIONS OFFICER, BHADRADRI KOTHAGUDEM
THE SUB-INSPECTOR OF POLICE, CHARLA, DUMMUGUDEM, BHADRACHALAM, PINAPAKA, MANUGURU, ASWAPURAM, BURGAMPAD..
ALL CONTROL ROOMS AND SUB-CONTROL ROOMS.
ALL SECTORAL OFFICERS.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,** భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, ఆదివారం ఉదయం 9 గంటలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు.

ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉద్ధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు:

సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం - 08743-232444
వరదల కంట్రోల్ రూమ్ - 7981219425
జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ - 08744-241950
ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం - 7995268352

ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

# అన్నదానం ఎంతో పవిత్రమైనది - గణేశునికి ఎంతో ప్రీతికరమైనది.



● రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.
● పాల్వంచలో గణపతి నవరాత్రి మహోత్సవ మండపాల వద్ద అన్నదానాల్లో పాల్గొన్న కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,**అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో పవిత్రమైనదని, ఆదిదేవుడు గణేశునికి ఎంతో ప్రీతికరమైనదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పాల్వంచ లోని పలు మండపాల వద్ద ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాలకోయ్య తండాలో, పాత పాల్వంచలో మైసమ్మతల్లి గుడి వద్ద, మంగబావి వీధిలో, హరిజన వాడ సాయి నగర్ లో, రజక వీధిలో, కేటిపిఎస్ "ఏ" కాలనీల్లోలి జరిగిన అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఆయా మండపాల వద్ద గణేశునికి పూజలు చేశారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని, భగవంతుని సాక్షాత్కారం లభిస్తుందన్నారు. నిత్యం భగవంతుని కొలిస్తే శుభం జరుగుతుందని కొత్వాల అన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాలను శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, అలెక్స్, మండపాల నిర్వాహకులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, చెరుకు అశోక్, వేణు, బొందిల బాలాజీ, అపరిచింతల సంతోష్, బండారు తేజ, గంగపురి శశి, పగిడిపెల్లి నాగేంద్రం, గంగపురి సతీష్, గౌరిశెట్టి గణేష్, గౌరిశెట్టి రంజిత్ కుమార్, జెల్ల ప్రన్నవ్ కాంత్, రాపెల్లి రాజేష్, నిమ్మల బ్రహ్మం, నిమ్మల మల్లిఖార్జున్, ఊటుకూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.యల్.పి.ఏ ఘన విజయం..






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 31,**కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో ఫ్రెండ్స్ కప్ సీరీస్ లో భాగంగా ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ ,టీం ఐ.యల్.పి.ఏ.11 మరియు మీడియా 11 మ్యాసీవ్ టీం మధ్య జరిగిన టి-20 మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐ.యల్. పి.ఏ నిర్ణీత 16 ఓవర్లలో 162/7 చేసి మీడియా ముందు 163 పరుగుల విజయ లక్ష్యం ఉంచింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన మీడియా 11 మ్యాసీవ్ టీం నిర్ణీత 16 ఓవర్లు ముగిసే సమయాని కి 123/7 చేసి 39 పరుగుల తేడాతో ఓటమి చవి చుసింది. ఐ.యల్. పి.ఏ. ఓపెనింగ్ జోడి 58 పరుగుల భాగస్వామ్యం అందించి శుభరంభం ఇచ్చారు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్స్ కుడా చేలరేగడం తో ఐ.యల్. భారీ స్కోర్ నమోదు చేసింది. అనంతరం ఐ.యల్. పి.ఏ.11 బౌలింగ్ విభాగం కట్టుదిట్టమైన బౌలింగ్ చేయడం తో ఐ.యల్. పి.ఏ. 11 భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐ.యల్. పి.ఏ. 11 టిం లో ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కన్వీనర్ సినియర్ న్యాయవాది జనపరెడ్డి గోపి కృష్ణ మ్యాచ్ అడి, అద్భుతమైన ఫీల్డింగ్ తో ఆ కట్టుకున్నారు. విజేతలకు ఇన్స్పెక్టర్ నరేష్ కూమార్ ట్రోఫి ని అందించారు.

# కరుణాపురంలో ఘనంగా ఫాదర్ అగుస్తో కొలంబో 16వ వర్ధంతి






**సీకే న్యూస్ ఆగస్టు 31 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

తెలుగుదేశం పార్టీ హనుమకొండ జిల్లా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం లో ఫాదర్ అగుస్తో కొలంబో 16వ వర్ధంతి సందర్భంగా ఫాదర్ అగుస్తో కొలంబో సమాధి వద్ద పూలమాలవేసి నివాళులర్పిస్తున్న భైరపాక ప్రభాకర్ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ నాయకులు, వికేఎస్ , ఎఫ్ సి టి మెంబర్స్ , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 2-3 గంటలపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం.

● కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హెచ్చరిక.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,**జిల్లా వ్యాప్తంగా వచ్చే 2-3 గంటలపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ఏదైనా ప్రాంతంలో మూడు గంటలకు పైగా వర్షం నిరంతరంగా కురిస్తే లేదా 100 మిల్లీ మీటర్లకు పైగా వర్షపాతం నమోదైతే అక్కడి పరిస్థితులను పరిశీలించి వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా అవసరమైతే సమీపంలోని పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించి, ఆహారం, తాగునీరు మరియు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ ను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్లు: 08744-241950, 08744-241951

# జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల జిల్లా ప్రెస్ క్లబ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టే 31,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను జిల్లా ప్రెస్ క్లబ్ 33 మంది స్టాఫ్ రిపోర్టర్ల బృందం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్ను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నా 33 మంది మీడియా ప్రతినిధులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి ముత్యాల రాజేష్ , ప్రెస్ క్లబ్ కోశాధికారి బి సాయి కౌశిక్ సీ కే న్యూస్ రిపోర్టర్ మరియు వివిధ పత్రికల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు బి సందీప్, ఏ సుధీర్ కుమార్, పి జీవన్ శివ, బరిగెల భూపేష్ కుమార్, కత్తి బాలకృష్ణ, ఈ.వీర రాఘవులు, జె పల్గుణ, ఎన్. శ్రీనివాసు, కె.సురేష్, ఎస్డి నూర్ రబ్బాని, జి సతీష్ కుమార్, ఎస్ ప్రవీణ్, ఆర్ నవీన్, ఆర్ పోలయ్య, ఎం మహేష్ కుమార్, , సి.లెనిన్ కుమార్, ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం లో ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలి

### మహిళలపై జరుగుతున్న దాడులు,అత్యాచారాలు అరికట్టాలి.

### పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కార్యదర్శి తోడెం దుర్గ డిమాండ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి.ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2500 రూపాయలు ప్రతి మహిళ అకౌంట్ లో జమ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల పరిధిలో ముకమామిడి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల మహాసభ మడకం విజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సభను ఉద్దేశించి డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ మాట్లాడుతూ.ఆరు గ్యారెంటీల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రతి మహిళా ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని విధాలుగా సమాన హక్కులు కల్పించాలని మహిళల మీద జరుగుతున్న దాడులు,అత్యాచారాలు ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని, గ్రామాలలో బెల్ట్ షాపులు అరికట్టి కుటుంబాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు గ్రామాలలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మనివ్వడం సరికాదని, మద్యానికి పద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని, ప్రభుత్వాం మాత్రం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యిందని ప్రభుత్వాన్ని విమర్శించారు.గత వారం పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో దోమలు ప్రబలి ప్రతి ఇంటిలో విష జ్వరాల బారిన పడుతున్న ప్రభుత్వాం మాత్రం పట్టించుకోవట్లేదు.ప్రభుత్వం వైద్య అధికారులను ఆదేశించి వెంటనే గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని,ప్రతి గ్రామంలో బ్లీచింగ్ శానిటరీ,క్లీనింగ్ వంటి పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలి.ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్,పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ. మహిళలను ఉద్దేశించి సమాజంలో మహిళల మీద జరుగుతున్న దాడులు అరికట్టాలని,సమాజంలో స్త్రీ పురుషులు వంటి భేదాలు లేకుండా ఇద్దరికీ సమాన హక్కులు కల్పించి మహిళలు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని మాట్లాడారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు నూప సరోజిని,రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు,పౌర హక్కుల సంఘం నాయకులు బండారి నాగేంద్రబాబు మాట్లాడారు.అనంతరం నూతన కమిటీని ప్రవేశపెట్టడం జరిగింది.సంఘ అధ్యక్ష, కార్యదర్శులుగా మడకం విజయ,కల్లూరి పద్మ, ఉపాధ్యక్షులు ఇర్పా తులసమ్మ,సహాయ కార్యదర్శిగా మోడియం శ్యామల కోశాధికారిక తురసం భవాని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యులుగా సున్నం రమాదేవి పదం పాపమ్మ సోడే ముత్తమ్మ ఈసం శ్రీలత పొడియం పుష్ప సోయం సుహాసిని,బండారు సుహాసిని ఈర్ప జయమ్మ పాయం వెంకటమ్మ కనకం దుర్గ పద్దం శ్యామల తదితరులను మండల సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు తాటి రత్తమ్మ మండల మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అయిత పరంజ్యోతి,



ఆగష్టు 31 (సీ కే న్యూస్) చేగుంట
చేగుంట మండల కేంద్రంలో శ్రీ లింగేశ్వర యూత్,ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆదివారం ముఖ్యఅతిథిగా, చేగుంట ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి, హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో, గ్రామ ప్రజల, సుఖ సంతోషాలతో ఆయుఆరోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని, శ్రీ మహా గణపతినీ ప్రార్థించారు, అనంతరం అయిత పరంజ్యోతి, చేతుల మీదుగా అన్నదాన నైవేద్యాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో, అయిత పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ, మాసుల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రగు శ్రీకాంత్, దుబ్బాక కాన్సెన్సీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంకన్న గారి సాయికుమార్ గౌడ్, నార్సింగ్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు డిష్ రాజు, సోమ సురేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు,స్వర్గం సిద్ధిరాములు , శ్రీ లింగేశ్వర యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## నూతనకల్లులో వినాయక విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమం..

- సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు..



తల్లాడ ఆగష్టు 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్
తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వరసిద్ధి వినాయక విగ్రహాన్ని గ్రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం విగ్రహం వద్ద గ్రామ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, సరస్వతి దంపతులు హాజరయ్యారు. వారు గణపయ్యకు పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో మహిళలందరూ హాజరై గణపయ్యకు పూజా కార్యక్రమాలు చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో తులతూగాలని లంబోదరుడిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటయ్య, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, కళ్యాణపు పెద్ద సత్యం, చెరుకూరి గోపాలరావు, చేదే వెంకన్న, విలాసారపు రాములు, గుర్రం రామారావు, నాయుడు చిన్న అప్పారావు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోత్కూర్ వర్తక సంఘం ఉపాధ్యక్షులు గా ఎన్నికైన శివకుమార్ కొల్లోజు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్
ఆత్మకూర్ (ఎం) ఆగస్టు 31 ఆత్మకూర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొల్లోజు శివకుమార్ ను మోత్కుర్ వర్తక సంఘం ఉపాధ్యక్షులు గా వర్తక సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నిక కు సహకరించిన వర్తక సంఘం సభ్యులకు శివకుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ మోత్కూర్ వర్తక సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి సత్యనారాయణ, పిఆర్ఓ గుర్రం మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షులు అల్లోడి సోమేశ్వర్,తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ నాయకుల ఆర్థిక చేయూత



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్(ఎం) ఆగస్టు 31(నిజం చెపుతాం) మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి నర్సింహ తల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నర్సింహ కుటుంబానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు వాట్సాప్ గ్రూపుల ద్వారా సేకరించిన విరాళాల రూపంలో మొత్తం 40,000 రూపాయలను నర్సింహ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి యాస మురళి,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పైల్ల దామోదర్ రెడ్డి నాయకులు జన్నాయికోడె యుగంధర్, రంగ స్వామి, ఉగ్గె నరేష్, ఎలగందుల సైదులు, ఆలేటి నరసింహ, మొలుగురి కరుణాకర్, యాస కిరణ్, రాచమల్ల కృష్ణ, బూడిద శేఖర్,పెద్దిటి అంజిరెడ్డి, తవిటి రాజు, వెలమకన్నె సత్యనారాయణ, దిగోజు నర్సింహ చారి, మొలుగు ఉపేందర్, పేరబయిన మధు, రాచమల్ల ప్రసాద్, చేపూరు సోమేశ్వర్ సాయి, ఎలిమినేటి రాజు, ఎలిమినేటి అభినయ్, కందడి మధు, ఎలిమినేటి పుల్లయ్య, ఎలిమినేటి పవన్ తదితరులు పాల్గొన్నారు

ఆగస్టు 31 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ నారాయణఖేడ్ నియోజకవర్గం:-సంగారెడ్డి జిల్లా:-
మనూరు మండలంలోని కమలాపూర్ చెరువు వద్ద దుర్ఘటన చోటుచేసుకుంది.
చాపలు పట్టేందుకు ఈరోజు మధ్యాహ్నం నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ఐదుగురు యువకులు 1)మహమ్మద్ 2)సుధీర్ 3)సందీప్
4)అద్నాన్5)లతీఫ్ (30) చెరువు వద్దకు వెళ్లగా, వారిలో లతీఫ్ (30) గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు.
స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి



చేరుకున్న నారాయణఖేడ్ %తీవంఎబవ% టీం గాలింపు చర్యలు చేపడుతున్నారు

## బూతు నెంబరు 233లో మాన్ కి బాత్ కార్యక్రమం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 31. ముఖ్య అతిధులు జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క మాన్ కి బాత్ కార్యక్రమాన్ని వలిగొండ మండలంలో నాగారం గ్రామంలోని బూత్ నెంబర్ 233 లో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన వారిలో బిజెపి మహిళా మోర్చా జిల్లా



కార్యదర్శి మందుల లక్ష్మీ , మండల ప్రధాన కార్యదర్శి లోడ్డె లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు , సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

### ఘనంగా బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం గణేష్ నిమర్జనం..

సి కె న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 31:బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం శ్రీనగర్ కాలనీలో ఐదు రోజులు పాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాధుని ఈరోజు నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్ నటరాజన్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గుండు అశోక్, పులిజాల నవీన్, వెంకట్, బాలు యాదవ్, ఆంజనేయులు, విజయ్, శ్రీకాంత్, రాజశేఖర్ , సంజు, రాఘవేందర్, ప్రవీణ్, తేజ, పవన్, నాని తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 31,
శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోార ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్బాబు పర్యవేక్షించినారు.

**దసరా ఉత్సవములలో సాంస్కృతిక కార్యక్రమాల నిమిత్తం దరఖాస్తులకు ఆహ్వానం.**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు తేది 22.09.2025 నుండి 02.10.2025 వరకు నిర్వహించబడు శ్రీ దేవి శరన్నవరాత్రి (దసరా) మహెూత్సవములలో సాంస్కృతిక కార్యక్రమముల నిమిత్తం ఆసక్తి గల కళకారుల నుండి దరఖాస్తులను స్వీకరించబడును. కావున దసరా ఉత్సవములలో సాంస్కృతిక కార్యక్రమముల నిమిత్తం ఆసక్తి గల కళకారులు తేది 05.09.2025 లోపు తమ దరఖాస్తులను దేవస్థాన కార్యాలయంలో అందచేయగలరు. తదుపరి వచ్చిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకొనబడవు.

## తల్లాడ రింగ్ రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ



తల్లాడ ఆగష్టు 31 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్
తల్లాడ పట్టణ కేంద్రంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందు ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడడం వల్ల వాహనదారులు మరియు రోడ్డు మీద తిరిగే ప్రజలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇది గమనించిన తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గ్రావెల్స్ తో గుంతలు పూడ్చి వేయించారు. నిరంతరం భారీ వాహనాలు తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతం నుంచి వెళుతూ ఉంటాయి కాబట్టి వాహనదారులు ఎలాంటి ఇబ్బంది పడకుండాఎలాంటి ప్రమాదాలు జరగకుండా గుంతలకు మరమ్మత్తులు చేయించారు.. ఇలాంటి ప్రజాసేవ లో కేరాఫ్ గా మారిన పోలీస్ శాఖ సిబ్బందికి తల్లాడ మండల ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామచందర్ తల్లి తండ్రుల జ్ఞాపకార్థం వాటర్ క్యాన్లు పంపిణీ.

ముఖ్య అతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 31.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రాంచందర్ యాదవ్ వారి తల్లిదండ్రుల కీర్తిశేషులు కొత్త పెద్దులు బుచ్చమ్మల జ్ఞాపకాలు వేములకొండ గ్రామంలో మంచినీటి ట్యాన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ పాల్గొన్నారు.

## గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం
## గడపగడపకు భారతీయ జనతా పార్టీ పథకం

- పోమాలపల్లి 124 బూత్ తొమ్మిది రేకుల 128,129 బూత్ దేవుని గుడి తండా 113 బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్
- కంచుకోట మహేష్ మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్



**సి కె న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 31**:కేశంపేట మండలంలోని పోమాలపల్లి, తొమ్మిదిరేకుల, దేవునిగుడిత్తండా గ్రామంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు చేసిన కార్యక్రమాలను, ప్రతి ఇంటికి కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది. గ్రామాలలో నరేంద్ర మోడీ గారి పేరు చెప్తేనే మహిళలు మరియు పేద కుటుంబ సభ్యులు నరేంద్ర మోడీ గారిపై చాలా విశ్వాసంతో ఉండడం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి కచ్చితంగా కలిసి వచ్చే విషయమని తెలియజేస్తున్నారు.గ్రామీణ వికాసం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రతి ఒక్క పథకం ప్రతి కుటుంబానికి చేరుతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి,మండల ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహులు,ఎస్టి మోర్చా నాయకులు రాజు నాయక్,మండల కార్యవర్గ సభ్యులు జెట్టూరి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమారస్వామి గుప్తా, కృష్ణ యాదవ్ ,శ్రీనివాస్ గౌడ్, తొమ్మిదిరేకుల శక్తి కేంద్రం ఇన్చార్జ్ ఆకుల గోపాల్, బూత్ అధ్యక్షులు చాకలి మహేందర్,లాలమోని యాదగిరి, శ్రీరాములు నాయక్,మహేష్,శివ, రాజు, చింటూ, వంశీ, శివ,మరియు కార్యకర్తలు , మహిళలు పాల్గొన్నారు.

## జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రము లోని శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు

- చౌదరిగూడ హనుమాన్ చాలీసా పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం మరియు సాంస్కృతిక కార్యక్రమం కోలాటం అఖండ భజన నిర్వహించారు
- తదనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం





**సి కె న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 31:** జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రము లోని శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లెడు చౌదరి గూడ మండల ప్రజలు పుర ప్రముఖులు వివిధ భజన మండలి భక్తులు యువజన సంఘాల సభ్యులు వ్యాపారస్తులు నాయకులు వినాయక మండపాల నిర్వహకులు యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు మరియు శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బీసీల యుద్ధభేరి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్

**బీసీ యుద్ధభేరిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న.. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు.. రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనా చారి,సిపిఎం జాతీయ అధ్యక్షుడు.. నారాయణ తదితరులు పాల్గొన్నారు**



**సి కె న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 32**:హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షుడు గుంజ కృష్ణ గారు... తెలంగాణ రాష్ట్ర జర్నల్ సెక్రెటరీ నందగోపాల్ గారి ఆధ్వర్యంలో జరిగిన బీసీ గర్జన సభలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ మాట్లాడుతూ...
రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి..దేశవ్యాప్తంగా బీసీ విద్యార్థులకు రియ బర్మెంట్ కల్పించాలి..పార్లమెంట్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి..కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ చేయాలి..కేంద్రంలో జనగణలో కులగననగా చేపట్టాలి..బీసీ ఉద్యోగుల ప్రమోషన్లు రిజర్వేషన్లు కల్పించాలి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బీసీ సంఘాలు భారీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గన్నాదని సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం





**సి కె న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 31** షాద్ నగర్ మున్సిపాలిటీలో నీ 2 వార్డ్ ఆఫీసర్స్ కాలనీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో గణేశుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అశుతోష్ యాదవ్ దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అశుతోష్ యాదవ్ దంపతులకు వారి కుటుంబ సభ్యులందరికీ ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు అలాగే ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు ఈ కార్యక్రమం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం మరియు అభినందనీయం

# 11 ఏళ్ల పవన్ రాజకీయ ప్రయాణంలో రాష్ట్రానికి ఒరిగిందేమిటి.?

**సి కె న్యూస్ :** 11 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో జనసేన పార్టీ, పవన కళ్యాణ్ ల వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని వైయస్ఆర్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... కుల, మత, రాజకీయాల్లో అవసరం మేరకు స్టాండ్ మార్చే పవన్ కళ్యాణ్ ఐడియాలజీ ఆయన్ను నమ్మి వచ్చిన వారికే అర్థం కావడం లేదని తేల్చి చెప్పారు. 2017లో సుగాలీ ప్రీతి హత్య జరిగితే... వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆధారాలు ఎలా తారుమారు అవుతాయని పవన్ కళ్యాన్ ను ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షాలు తనకు అత్యంత సన్నిహితులని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్... స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై వారిని ఎందుకు ఒప్పించడం లేదని నిలదీశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**మీ కార్యకర్తలకే అర్థం కాని ఐడియాలజీ:**
మీ ఐడియాలజీని, ప్రాగ్మటిజమ్ మిమ్మల్ని నమ్మి మీ వెనుక వచ్చినవారే అర్థం కాక సతమతమవుతున్నారు. మీ ఐడియాలజీ అసలు ప్రాగ్మటిజమా ఇంకేదైనా అన్నది కూడా అర్థం కావడం లేదు. కులం గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నడుపుతున్న మీ ఐడియాలజీ చూస్తే .. ఒక్కోసారి ఒక్కోరకమైన మాటలు మాట్లాడారు. మీకు అవసరం ఉన్నప్పుడు ఒకరకమైన కులవాదన, అవసరం తీరాక మరొకరకమైన కులవాదన మాట్లాడుతున్న మీది ఏ రకమైన ఐడియాలజీ అన్నది ప్రజలతో పాటు మీ కార్యకర్తలకు అర్థం కాలవడం లేదు.
మతం గురించి కూడా వివిధ సందర్భాల్లో భిన్నమైన మాటలు మాట్లాడారు. కాసేపు మతం గురించి హిందూనాయకులే గొడవులు పెడతారని మాట్లాడారు. మీ నాయనమ్మ దీపారాధన చేస్తే మీ తాతయ్య సిగరెట్ వెలిగించుకునేవారని చెప్పారు. ఇంకో సందర్భంలో నేను బాప్టిజమ్ తీసుకున్నానని చెప్పారు. మరోసారి నేను అన్ అపాలజిటిక్ సనాతనీ హిందూ అని చెబుతుంటారు. ఇప్పుడేమో మతం లేదంటున్నారు. రేపు ఇంకేం అంటారో ఆ భగవంతుడు కూడా పసిగట్టలేడు.
మీ రాజకీయ సిద్ధాంతం చూస్తే.. మీ కార్యాలయం అంతా చేగువేరా, మాయవతి, అనంతరం కమ్యూనిస్టులతో సాగిన మీ ప్రయాణం ఆ తర్వాత కాషాయ బట్టలతో సాగి ఇప్పుడు తెలుగుదేశం పార్టీతో కొనసాగుతున్నారు. మీది ఒక్క సిద్ధాంతం కాదు. లెఫ్టిజం, రైటిజం, సెంట్రలిజం అన్ని కలిసి పవనిజం మీది.

**సుగాలీ ప్రీతి హత్యపై పచ్చి అబద్దాలు:**
నారా చంద్రబాబు నాయుడు, మీరు కలిసి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ హయాంలో 2017 ఆగష్టులో అనుమానాస్పదంగా సుగాలీ ప్రీతి అనే బాలిక మరణిస్తే.. దానిమీద మీ అభిప్రాయాలు కూడా రకరకాలుగా మారిపోయాయి. బాధిత కుటుంబానికి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 5 సెంట్ల ఇండ్ల స్థలం, 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం మన పోరాట ఫలితంగా ఇస్తే.. ఇవాళ సుగాలీ ప్రీతి తల్లి మన మీద రాళ్లేస్తుందని మీ పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో మాట్లాడారు. వాస్తవానికి 2017 ఆగష్టులో సుగాలీ ప్రీతిని హతమార్చారు. ఆ కేసులో స్కూల్ కరస్పాండెంట్, మిగిలిన నిందితులను సెప్టంబరులో అరెస్టు చేస్తే.. అదే ఏడాది అక్టోబరులో వారికి బెయిల్ వచ్చింది. సంఘటనా స్థలంలో ఆధారాలు, డీఎన్ ఏ ముద్దాయిలతో సరిపోలడం లేదని విడిచిపెట్టారు. మీరు ఆ రోజు ఏం మాట్లాడకుండా ఎన్నికల ప్రచారంలో వంద రోజుల్లో సీబీఐ విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారు.
వాస్తవానికి 2022 లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సుగాలి ప్రీతి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం, 5 సెంట్ల ఇండ్ల స్థలం, 5 ఎకరాల భూమి ఇవ్వడంతో పాటు, హత్యా కేసుపై సీబీఐ విచారణ చేయాలని కోరారు. ప్రధానితో నేరుగా మాట్లాడగలనని చెప్పే మీరు ఆరోజు ఎందుకు ఈ కేసులో సిబీఐ విచారణ చేయాలని అడగలేదు. ఇప్పుడు మరలా మాట మారుస్తూ.. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం హత్యకు సంబంధించిన సాక్ష్యాధారాలను చెరిపేసిందని అత్యంత కిరాతకంగా మాట్లాడుతున్నారు. మీరు, చంద్రబాబు కలిసి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ హయాంలో సుగాలీ ప్రీతి హత్య, ముద్దాయిల అరెస్టు, ఆధారాలు సరిపోలక పోవడంతో వారు విడుదల అయితే... వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధారాలు ధ్వంసం చేసిందని ఏ రకంగా మాట్లాడతారు.
గత ఎన్నికల ప్రచారంలో సుగాలీ ప్రీతి మరణంపై సిబీఐ విచారణ చేసి న్యాయం చేస్తానని మాట్లాడి మీరు మర్చిపోతే... ఇవాళ ఆ తల్లి ఆక్రోషంతో మీ కార్యాలయాలు, ప్రభుత్వం చుట్టూ తిరుగుతుంటే, మీరు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదు. పైగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రీతి కుటుంబానికి న్యాయం చేస్తే దాన్ని కూడా మీ ఖాతాలో వేసుకోవడాన్ని ఏ ఇజం అంటారు పవన్ కల్యాణ్..? ప్రాగ్మటిజమ్ అంటే ఇదేనా ?
ఇంత పచ్చి అబద్దాలు ఆడుతున్న నీకు పాపం చుట్టుకోదా పవన్ కళ్యాణ్..?

**నిబద్దత లేని రాజకీయ విధానాలు:**
ఇక జనసేన పార్టీ పెట్టిన తర్వాత 10 ఏళ్లలో రకరకాలుగా మారిన మీ రాజకీయ విధానాలు, మీ నిబద్దత, వివిధ సందర్భాల్లో మీరు మాట్లాడిన మాటలు చూస్తే మీ కార్యకర్తలే ఆశ్చర్యపోతారు. టీడీపీ పల్లకీ ఇక మోయలేం, భుజాలు అరిగిపోయాయని చెప్పిన మీరు, కుక్కకు బిస్కెట్లు వేసినట్లు టీడీపీ మనకు పదో, పదిహేను సీట్లు వేస్తుందనీ మీరే చెప్పారు. ఆ తర్వాత ఆ మాట మీద కూడా నిలబడకుండా మీ అంతటి మీరే మనకు పోల్ మేనేజిమెంట్ తెలియదు, అన్ని స్థానాల్లో పోటీ చేసే సత్తా లేదని చేతులెత్తేసిన మాట నిజం కాదా ?అందులో భాగంగా మరలా తెలుగుదేశం పార్టీని భుజానకెత్తుకుని మోయాలని చెప్పి మీ కార్యకర్తలనే ఆశ్చర్యపరిచిన ఐడియాలజి మీది.

**స్టీల్ ప్లాంట్ విషయంలో మీది పచ్చి దగా:**
వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి మీ స్పందన చూస్తే.... ఆ రోజు ప్రతిపక్షంలో వైయస్ఆర్‌సీపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపామని చెబుతున్నారు. వాస్తవానికి స్టీల్ ప్లాంట్ కు సంబంధించి రూ.14 వేల కోట్లు అప్పులు కట్టాల్సిన అవసరం ఉందని తీర్మానం చేసిన కేంద్రం రూ.11,400 కోట్లు మాత్రమే చెల్లిస్తామని స్పష్టం చేసింది. అందులో రూ.8,500 కోట్లు మాత్రమే విడుదల చేయగా.. మరో రూ.3 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇంకా రూ.3 వేల కోట్లు రావాల్సి ఉందని చెబుతోంది. కేంద్రం ఈ రూ.8,500 కోట్లు జీఎస్టీ బకాయిలు కట్టడానికి ఇచ్చింది. ఈ డబ్బులు తిరిగి కేంద్రానికే వెళతాయి. అంటే కేంద్రం ఒక జేబులో తీసి మరో జేబులో పెట్టుకుంటున్నారు. ఇంకా బ్యాంకు రుణాలు చెల్లింపు, వీఆర్ ఎస్ తీసుకున్న 1440 మంది ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రూ.500 కోట్లు చెల్లించడానికి సరిపోతుంది. స్టీల్ ప్లాంట్ లో సుమారు 14000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉంటే... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 4వేల మందికి ఉద్వాసన చెప్పిన మాట వాస్తవం కాదా.? త్వరలోనే మరో 2వేల మందిని ఇంటికి పంపించడానికి మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు సిద్ధంగా ఉన్న మాట నిజం కాదా? ఇదీ కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు చేస్తున్న మేలు. స్టీల్ ప్లాంటులో 18 వేల మంది శాశ్వత ఉద్యోగులుంటే... కూటమి ప్రభుత్వంపై నమ్మకం లేక 1440 మంది వాలంటరీ రిటైర్ మెంట్ తీసుకున్నారు. మరో వేయి మంది అదే బాటలో ఉన్నారు. 8 వేల మంది పదవీ విరమణ చేశారు. ఇది కాక స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం భూములిచ్చిన వారిలో 8 వేల మంది నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. వారందరికీ ఉద్యోగాలిస్తామని మీరు, చంద్రబాబు కలిసి ఇచ్చిన హామీ ఏమైంది? ఒక్క కొత్త ఉద్యోగ నియామకం కూడా మీరు వచ్చిన తర్వాత జరగలేదు. ఆ మిగిలిన వారికి కేవలం 75 శాతం మాత్రమే జీతాలు చెల్లిస్తూ.. వారికి రావాల్సిన ఇతర భత్యాలన్నీ నిలిపివేశారు. మరి మీరు ఎక్కడ, ఏ విధంగా స్టీల్ ప్లాంటును కాపాడినట్టు, ఎవరిని మోసం చేయడానికి ఇంత వంచన మాటలు చెబుతున్నారు.?
స్టీల్ ప్లాంటులో కీలకమైన వాటితో సహా 32 విభాగాల ప్రయివేటీకరణకు టెండర్లు ఆహ్వానించారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకున్న నిర్ణయాలే. మీకు అత్యంత సన్నిహతులు అని చెప్పుకుంటున్న మీ ఢిల్లీ బాగస్వామిలే ఈ ప్రయివేటీకరణ నిర్ణయం తీసుకుంటే.. మీరు మాత్రం స్టీల్ ప్లాంటును కాపాడానని చెబుతున్నారు. ఇదా మీ ఐడియాలజీ ?

# మోదీ - జెలెన్‌స్కీ ఫోన్‌కాల్.. ట్రంప్ అసహనం

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీతో భారత ప్రధాని నరేంద్ర మోదీ జరిపిన సంభాషణ ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై భారత్ తన వైఖరిని స్పష్టం చేయడానికి ఒక ముఖ్యమైన అవకాశాన్ని కల్పించింది. ఈ సంభాషణలో మోదీ శాంతియుత పరిష్కారం కోసం భారతదేశం మద్దతు ఉంటుందని మరోసారి పునరుద్ఘాటించారు. ఇది అంతర్జాతీయ వేదికపై శాంతి స్థాపనలో భారత్ తన పాత్రను గట్టిగా నిలబెట్టుకోవడానికి నిదర్శనం.వచ్చే వారం షాంఘై సహకార సంస్థ (%ాజూ%) సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో జెలెన్‌స్కీతో చర్చలు కీలకమైనవి. “రష్యా అగ్రనాయకత్వానికి సరైన సందేశం చేరేందుకు భారత్ ముందుండాలి” అని జెలెన్‌స్కీ కోరడం ద్వారా ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ ఒక విశ్వసనీయ, తటస్థ మధ్యవర్తిగా వ్యవహరించగలదనే నమ్మకం స్పష్టమవుతుంది.




**ట్రంప్‌తో సంబంధాలు: రాజకీయ అహం, విశ్వాస లోపం**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ సంబంధాలు ఇటీవలి కాలంలో క్షీణించాయి. దీనికి ప్రధాన కారణం ట్రంప్ అనుసరించిన ఏకపక్ష వైఖరి. ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి స్థాపనలో మధ్యవర్తిత్వం వహించాలని ట్రంప్ చేసిన ప్రయత్నాలకు మోదీ సహకరించలేదు. దీనికి ప్రధాన కారణం కాశ్మీర్ వంటి వివాదాల్లో మూడో పక్షం జోక్యాన్ని భారత్ ఎప్పటికీ అంగీకరించదు అనే ప్రాథమిక సూత్రం.

ట్రంప్ పదే పదే ఫోన్ చేసినా మోదీ స్పందించకపోవడం వెనుక పలు కారణాలున్నాయి. ట్రంప్ తన స్వంత సోషల్ మీడియా వేదిక ‘ట్రూత్’లో భారత్-పాక్ శాంతి ప్రక్రియపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం, ట్రేడ్ డీల్‌లపై బెదిరింపులకు దిగడం వల్ల రెండు దేశాల మధ్య విశ్వాసం దెబ్బతింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌తో కలిసి ఫొటో దిగాలని ట్రంప్ ఆలోచన మోదీకి నచ్చలేదు. ఇది ట్రంప్ భారత-పాక్ సంబంధాలపై అవగాహన లేకపోవడాన్ని సూచిస్తుంది. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ జరగబోతోందని ట్రంప్ ముందుగానే ప్రకటించడం, భారత్‌ను ఇబ్బందులకు గురిచేసింది.ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది చివర్లో భారత్‌లో జరగనున్న క్వాడ్ సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశాలు తగ్గాయని అమెరికా వర్గాలు కూడా చెబుతున్నాయి. జెఫరీస్ వంటి ఆర్థిక సంస్థలు కూడా ఇదే విషయాన్ని తమ నివేదికలో పేర్కొన్నాయి. ఈ సమస్యలన్నీ రాజకీయ అహం.. రెండు దేశాల మధ్య విశ్వాస లోపానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి.మొత్తం మీద జెలెన్‌స్కీతో మోదీ సంభాషణ శాంతి దిశగా భారత్ తీసుకుంటున్న చొరవకు నిదర్శనం కాగా ట్రంప్‌తో సంబంధాలు మాత్రం రాజకీయ అహం.. ప్రాథమిక విధానాల మధ్య ఉన్న విభేదాలను స్పష్టం చేస్తున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ శాంతి స్థాపనలో చురుకైన పాత్ర పోషిస్తున్న భారత్, మరోవైపు తన సార్వభౌమాధికారం, ప్రాథమిక విధానాలపై రాజీపడదని ట్రంప్‌కు పరోక్షంగా స్పష్టం చేసింది.ం

# గాల్లో ఎగురుతున్న ఫ్లైట్లో టాయిలెట్ లో సమస్యలు.. సిబ్బంది తీరుకి ప్రయాణికులు అసహనం!

ఈ మధ్యకాలంలో విమాన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. తరచూ విమానాల్లో పలు సమస్యలు తలెత్తుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ ఏడాది అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఎంతమందిని బలి తీసుకుందో చెప్పనక్కర్లేదు. అయితే ఈ విమాన ప్రమాదం జరిగాక పలు విమానాలు స్టార్ట్ అయ్యే ముందు వాటి కండిషన్ ఎలా ఉంది అని ముందుగానే చూసుకుంటున్నారు. కానీ ఎన్నిసార్లు టెక్నికల్ సమస్యలు రాకుండా చూసుకున్నా కూడా ఏదో ఒక మూలన విమానాల్లో సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. అయితే తాజాగా ఒక వార్త మాత్రం చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విమాన ప్రయాణికులు టాయిలెట్ చేయడానికి కూడా వీల్లేకపోవడంతో చివరికి తాము తెచ్చుకున్న వాటర్ బాటిళ్లలోనే మూత్ర విసర్జన చేయాల్సి వచ్చింది. మరి ఈ ఘటన ఎక్కడ జరిగింది అనేది ఇప్పుడు చూద్దాం..




ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లడానికి.. తొందరగా గమ్యాన్ని చేరుకోవడానికి విమానాలను ఎంచుకుంటారు. అలా ఒక దేశం నుండి మరో దేశానికి గంటల్లో వెళ్తున్నారంటే అదంతా విమానాల వల్లే అని చెప్పుకోవచ్చు. కానీ అలాంటి విమానాలు ఎక్కాలంటేనే ప్రస్తుతం చాలా మంది భయపడిపోతున్నారు. ఎందుకంటే ఎప్పుడు విమానంలో ఏ సమస్య వస్తుందో తెలియడం లేదు. టెక్నికల్ సమస్యల వల్ల విమానాలు గాల్లోనే కుప్పకూలిపోతున్నాయి. దీనివల్ల ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయి కూడా. దాంతో విమాన ప్రయాణికులు గమ్యాన్ని చేరేవరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కూర్చుంటున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..

అదేంటంటే.. వర్జిన్ ఆస్ట్రేలియా బోయింగ్ (737 %హీూశ% 8) విమానం గురువారం నాడు మధ్యాహ్న సమయంలో బాలిలోని డెన్ పసర్ విమానాశ్రయం నుండి బ్రిస్బేన్ కి బయలు దేరింది. అయితే ఈ విమానంలోని ప్రయాణికులు గమ్యాన్ని చేరుకునే వరకు 6 గంటల సమయం పడుతుంది. అయితే విమానం స్టార్ట్ అయ్యే ముందు అన్ని సరిగానే ఉన్నాయని చూసుకున్నారు. కానీ తర్వాత సడన్గా విమానంలో సమస్యలు తలెత్తాయి..అదేంటంటే విమానంలోని ఒక టాయిలెట్ సరిగ్గా లేదని.. అందులో కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయని తేలింది. దాంతో మూడు గంటల పాటు విమాన ప్రయాణికులు ఒకే టాయిలెట్ ని వినియోగించుకున్నారు. అయితే ఉన్న ఆ ఒక టాయిలెట్ లో కూడా సమస్యలు ఉన్నాయని తెలియడంతో చివరికి చేసేదేమీ లేక అందులో ఉన్న వృద్ధులు,పిల్లలు, మహిళలు ఎక్కువసేపు ఆపుకోలేక చివరికి తమ వాటర్ బాటిళ్లలో మూత్ర విసర్జన చేశారు.. ఇక ఓ వృద్ధురాలు అయితే మూడు గంటల పాటు టాయిలెట్ ఆపుకోలేక చివరికి సీట్ లోనే మూత్ర విసర్జన చేసిందట. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ ఇది తెలిసాక చాలామంది నెటిజన్లు విమాన సిబ్బందిపై మండి పడుతున్నారు. ముఖ్యంగా ఆ విమాన ప్రయాణికులు విమాన సిబ్బందిపై మండి పడుతూ కనీసం విమానం కండిషన్ ఎలా ఉందో చూసుకోకుండానే మమ్మల్ని ఇంత దూరం ఎలా తీసుకువచ్చారని మండిపడ్డారట. తమ విమానంలో తలెత్తిన సమస్య గురించి వర్జిన్ ఆస్ట్రేలియా స్పందిస్తూ.. విమానంలో తలెత్తిన సమస్యలకు, విమాన ప్రయాణికులను అసౌకర్యానికి గురిచేసినందుకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా కఠిన జాగ్రత్తలు తీసుకుంటాం. విమాన ప్రయాణికులకు ఫ్లైట్ క్రెడిట్ లు ఇస్తాము.. అంటూ చెప్పారు.అయితే ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన పై చాలా మంది జనాలు కూడా మండి పడుతున్నారు.ఆరు గంటలపాటు మనిషి టాయిలెట్ చేయకుండా ఎలా ఉంటారు. ఆ విమానంలో ఎంత మంది చిన్న పిల్లలు..వృద్ధులు.. ఆడవాళ్లు ఇబ్బందులు పడ్డారో.. ఊహించుకుంటేనే చాలా భయంకరంగా ఉంది అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు రేవంత్ హామీ.. అసెంబ్లీలో ఆసక్తికర చర్చ




తెలంగాణ అసెంబ్లీలో మున్సిపల్, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశం ఒక ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఈ చర్చలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా నిలిచాయి. గంగుల కమలాకర్ తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లను చేర్చాలని, దీనివల్ల కోర్టుల నుంచి రక్షణ లభిస్తుందని సూచించారు. “జయలలిత మాదిరి నిర్ణయాలు తీసుకోవాలి” అని ప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

**సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు**

మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రసంగానికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గంగుల గారితో “పెద్దల ఒత్తిడికి భయపడొద్దు” అని, “ఎలాంటి ఇబ్బంది వచ్చినా నేనున్నా” అని భరోసా ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మంచి ఉద్దేశంతో వచ్చిన బిల్లును విమర్శించడం సరికాదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**కులగణన, రిజర్వేషన్లపై రేవంత్ స్పష్టత**

వందేళ్లలో జరగని కులగణనను తాము చేశామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తమ లక్ష్యం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమేనని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడమే కొన్ని పార్టీల ఉద్దేశమని విమర్శించారు. ప్రజా సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు రాజ్యాంగ పరిధిలోనే ఉంటాయని స్పష్టం చేశారు. బలహీన వర్గాల రిజర్వేషన్ల కోసం ఐదుసార్లు ప్రధానికి లేఖ రాసినా అపాయింట్‌మెంట్ రాలేదని ఆయన ఆరోపించారు. ఈ విధంగా, తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై జరిగిన చర్చ, అధికార, ప్రతిపక్షాల మధ్య ఆసక్తికర సంభాషణకు దారితీసింది. సీఎం రేవంత్ రెడ్డి చేసిన భరోసా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి.

# అమెరికా వీసా ఫీజు పెంపు.. ట్రావెల్ ఇండస్ట్రీపై గట్టి ప్రభావం



అమెరికాకు ప్రయాణించాలనుకునే వారికి అదనపు భారం. అమెరికా ప్రభుత్వం వీసా ఫీజులను గణనీయంగా పెంచింది. ఈ కొత్త నిబంధన అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తుంది. దీని వల్ల విదేశీ ప్రయాణికులు ఇప్పుడు ఇంటెగ్రిటీ ఫీ పేరుతో అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఈ పెంపు ముఖ్యంగా భారత్, చైనా, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఎంత ఖర్చవుతుంది?**

ప్రస్తుతం అమెరికా వీసా ఫీజు సుమారు $192 (దాదాపు 17,000) ఉంది. కానీ, అక్టోబర్ 1 నుంచి దీనికి అదనంగా $250 (దాదాపు ?22,000) ఇంటెగ్రిటీ ఫీ జత అవుతుంది. దీంతో మొత్తం వీసా ఖర్చు $%442 (దాదాపు ?39,000) కు చేరుకుంటుంది. ఈ అదనపు ఖర్చు విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు అందరికీ వర్తిస్తుంది.

**ట్రావెల్ ఇండస్ట్రీపై ప్రభావం**

ప్రయాణ ఖర్చులు ఇప్పటికే పెరిగిన నేపథ్యంలో ఈ అదనపు ఫీజు ఒక పెద్ద భారంగా మారనుంది. దీంతో చాలా మంది అమెరికా పర్యటనలను వాయిదా వేసుకునే అవకాశం ఉంది. ఇది ట్రావెల్ ఏజెన్సీలు, ఎయిర్‌లైన్స్, హోటల్స్ వంటి రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అమెరికాకు వచ్చే పర్యాటకుల సంఖ్య తగ్గిపోతే, అక్కడి స్థానిక వ్యాపారాలు కూడా నష్టపోతాయి. ఆర్థికవేత్తల అంచనా ప్రకారం, ఈ ఫీజు పెంపు వల్ల అమెరికా పర్యాటక రంగం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఆర్థికవేత్తల అంచనా ప్రకారం, ఈ ఫీజు పెంపు వల్ల అమెరికా పర్యాటక రంగం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. పర్యాటకుల తగ్గుదల వల్ల అక్కడి ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం పడవచ్చు. ఈ నిర్ణయం ఎంతవరకు సరైనదో కాలమే చెప్పాలి.

# ఎక్కడ చూసినా బాబే



చంద్రబాబు కి ఒక పేరు ఉంది. ఆయన పని రాక్షసుడు అన్నది ఆయనకు అసలైన పేరు. దాన్ని రాజకీయ ప్రత్యర్థులు సైతం అంగీకరిస్తారు. బాబు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎపుడూ జనంతోనే ఉంటారు. జనంతోనే మమేకం అవుతారు. అధికారంలో ఉన్నాం కదా అని అసలు రిలాక్స్ కారు. ఆ పదం అన్నది అయన పొలిటికల్ హిస్టరీలో లేదు అనే చెప్పాలి. ఉదాహరణకు చూస్తే కనుక నాలుగవసారి ముఖ్యమంత్రి ఆయిన తరువాత బాబు తన జోరు మరింతగా పెంచేసారు. ఏడున్నర పదులు వయసు కూడా జస్ట్ ఒక నంబర్ గానే బాబుకు వుంది అంటున్నారు. నిజం చెప్పాలనంటే నవ యువకుల కంటే కూడా బాబు మరింత ఎక్కువగా కష్టపడుతున్నారు అని అంటారు.

**ప్రతీ రోజూ సభలే :**

చంద్రబాబు చేసే వరస పర్యటనలు చూసినా అయన బిజీ షెడ్యూల్ చూసినా ఎవరికైనా వామ్మో అనిపిస్తుంది. అయనకు అలుపు ఉండదా లేక ఆయన అన్నింటికీ అతీతమా అన్న సందేహాలు కూడా వస్తాయి. దేశంలో ఏ నాయకుడూ చేయనన్ని పర్యటనలు బాబు చేస్తున్నారు అంటే గ్రేట్ అనుకోవల్సిందే. ఒకే రోజు రెండు మూడు పర్యటనలు కూడా చేస్తూ బాబు ఆదరగొడుతున్నారు. ఈ విషయంలో బాబుని ఎంతైనా మెచ్చాల్సిందే అని అంటున్నారు.

**బాబుకు సరిసాటి బాబే :**

అవును ఇదే అంతా అంటున్నారు. బాబు ఎనర్జీ లెవెల్స్ ని కానీ అయన స్పీడ్ ని కానీ బ్యాలెన్స్ చేసే వారు ఎవరూ లేరనే అంటున్నారు. దేశంలో చూసినా ఇంతలా జనంతో కలియతిరిగే నాయకుడు లేనే లేరు అని చెప్పాలి. బాబుకు ఇంతటి సుదీర్ఘమైన రాజకీయ జీవితం ఊరకే అయితే రాలేదు. అంతా అయన రెక్కలు కష్టమే అని విశ్లేషించాలి. చేసిన పని జనం లో చెప్పుకోవాలి. నిరంతరం ఆశవాహ వాతావరణం కల్పించాలి. సమస్యలు అన్నీ ఎవరూ తీర్చలేరు. కానీ కనీసం ఆలకించాలి. నేను ఉన్నాను ఆని గట్టి భరోసా అయినా ఇవ్వాలి. అది ఉత్తమ నాయకుడు లక్షణం. బాబులో ఇవి నిండుగా మెండుగా ఉన్నాయి. అందుకే బాబుని అంతా తలచుకునేది. ఇతర నాయకులు కూడా ఆయనను స్ఫూర్తి గా తీసుకుంటే వారి రాజకియం కూడా రాణిస్తుంది.

# ఆ తీర్పుతో ఊహించని గుర్తింపు: జస్టిస్ విక్రమ్‌నాథ్

దేశంలో జంతు హక్కులు, ప్రజా భద్రత అనే రెండు అంశాలను ఒకేసారి వెలుగులోకి తెచ్చిన కేసు “వీధి కుక్కల సమస్య.” ఈ కేసు తీర్పుతో దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని సుప్రీంకోర్టు సీనియర్ జడ్జి జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇటీవల కేరళలో జరిగిన నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న కేసులు కూడా సమాజంలో పెద్ద ప్రభావం చూపగలవని తన అనుభవం ద్వారా తెలిసిందని అన్నారు.

**ధర్మాసనం తీర్పుపై విమర్శలు**

ప్రారంభంలో సుప్రీం కోర్టు మరో ధర్మాసనం “ఎన్సీఆర్ పరిధిలోని అన్ని వీధి కుక్కలను ఎనిమిది వారాల్లో షెల్టర్లకు తరలించాలి” అని ఆదేశించగా, దానిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. జంతు ప్రేమికులు మాత్రమే కాకుండా, న్యాయవేత్తలు, సామాజిక కార్యకర్తలు కూడా దీనికి వ్యతిరేకంగా స్వరం ఎత్తారు. మానవుల భద్రతతో పాటు జంతువుల ప్రాణ రక్షణ కూడా సమానంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్న వాదన బలంగా వినిపించింది.

**మానవ భద్రత.. జంతు సంక్షేమం**

ఈ వివాదాస్పద ఆదేశంపై పునర్విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. రేబిస్ లక్షణాలు గల కుక్కలు లేదా ప్రమాదకర ప్రవర్తన చూపిస్తున్న జంతువులను మాత్రమే నిర్బంధించాలని, మిగతావి వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ తర్వాత తిరిగి వాటి పరిసరాల్లోనే వదిలిపెట్టాలని స్పష్టంచేసింది. ఈ తీర్పుతో మానవ భద్రతా కోణం, జంతు సంక్షేమ దృక్కోణం రెండింటికీ సమతౌల్యం కలిగింది.

**ఊహించని స్పందన**

జస్టిస్ విక్రమ్‌నాథ్ తన అనుభవాన్ని పంచుకుంటూ, ఈ తీర్పు వల్ల సాధారణ పౌరులతో పాటు జంతు ప్రేమికుల నుండి కూడా శుభాకాంక్షలు అందుతున్నాయని తెలిపారు. “ఇంత సింపుల్‌గా కనిపించిన కేసు, నాకు అంతటి పేరును తెస్తుందని ఊహించలేదు” అని ఆయన వ్యాఖ్యానించడం, న్యాయవ్యవస్థలోని ప్రతి నిర్ణయం ఎంత ప్రభావవంతమో ప్రతిబింబిస్తోంది.

**సమాజ సమతౌల్యం.. చట్టపరిరక్షణ**

ఈ కేసు ద్వారా ఒక ముఖ్యమైన సందేశం వెలువడింది %-% న్యాయ నిర్ణయం కేవలం చట్టపరమైన విషయమే కాదు, సమాజంలో సమతౌల్యం తీసుకురావడంలో కీలక సాధనం. వీధి కుక్కల సమస్య వంటి చిన్నదిగా కనిపించే అంశం కూడా మానవ హక్కులు, జంతు హక్కులు, ప్రజా ఆరోగ్యం వంటి విస్తృత చర్చలకు దారి తీస్తుంది. జస్టిస్ విక్రమ్‌నాథ్ తీర్పు న్యాయపరమైన దిశలో మాత్రమే కాకుండా, నైతిక విలువల పరంగా కూడా ఒక కొత్త దృక్కోణాన్ని సమాజానికి అందించింది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## డిప్రెషన్ లో ఉన్నప్పుడు ఏంతినాలి.. ఏం తినకూడదు..!

తిండిపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాదు మానసిక ఆరోగ్యాన్ని కూడా ఫుడ్ హ్యాబిట్సే డిసైడ్ చేస్తాయి. సంతోషం, బాధ, కోపం, డిప్రెషన్.. ఇలా ఎమోషన్ ఏదైనా సరే తినే ఫుడ్ తోనే లింక్ అయి ఉంటుంది బ్రెయిన్? కి, డైజెషన్ ట్రాక్? కి చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. డైజెషన్ ట్రాక్ లో కొన్ని బిలియన్ల సూక్ష్మ జీవులు ఉంటాయి. అవి పేగుల నుంచి బ్రెయిన్, మెసేజ్ పంపించే న్యూరోట్రాన్స్ మీటర్? ను తయారుచేస్తాయి. కడుపునిండా తిన్నప్పుడు ఆ న్యూరో ట్రాన్స్? మీటర్స్ పర్ఫెక్ట్ షేప్? లో ఉండి.. బ్రెయిన్? కు మెసేజ్ పంపుతాయి. దానివల్ల హెల్దీ బ్యాక్టీరియా రిలీజ్ అవుతుంది. అది డోపమైన్, సెరటోనిన్ అనే హ్యాపీ హార్మోన్లను రిలీజ్ చేస్తుంది. కానీ, నూడిల్స్, బర్గర్ లాంటి ఫాస్ట్? ఫుడ్స్ తింటే న్యూరోట్రాన్స్? మీటర్స్ షేప్ లో తేడా వస్తుంది. బ్రెయిన్? కి సరిగా మెసేజ్ అందదు. దానివల్ల మూడ్? స్వింగ్స్, ఏదో ఒకటి తినాలనిపించే ఆలోచనలు చుట్టుముడతాయి. కాస్త డిప్రెషన్లో ఉన్నప్పుడు అవి మరింత పెరుగుతాయి. అందుకే డ్రిప్రెషన్లో ఉన్నప్పుడు తినాల్సిన, తినకూడని ఫుడ్ ఏంటో ఫేమస్ న్యూట్రిషనిస్ట్ లు చెప్తున్నారు.

### ఏమేం తినాలి?

కాస్త ముభావంగా అనిపిస్తుంటే వాల్? నట్స్ తినాలి. వీటిల్లోని ఒమెగా -3 ఫ్యాటీ యాసిడ్స్ బ్రెయిన్ ఫంక్షనింగ్ ని సపోర్ట్ చేస్తాయి. డ్రిపెషన్ సింప్టమ్స్ ని తగ్గిస్తాయి. అలాగే ఒమెగా -3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండే అవిసె గింజలు. పాదరసం లేని సాల్మన్ ఫిష్, చియా సీడ్స్ తినాలి. వీటిల్లో ఉండే ఫోలేట్, మెలటోనిన్, విటమిన్-ఇ. యాంటీ ఆక్సిడెంట్స్ న్యూరోప్రొటక్టివ్ కాంపౌండ్స్ గా పనిచేసి డిప్రెషన్? ని కంట్రోల్ చేస్తాయి.

డిప్రెషన్లో ఉన్నప్పుడు బీన్స్ ని డైట్ లో పక్కాగా చేర్చాలి. వీటిల్లోని జింక్,


కాపర్, మాంగనీస్, సెలీనియం. విటమిన్-బి1, బి6, ఇ.కె లు షుగర్ లెవల్స్? ని కంట్రోల్ చేసి చే మూడ్ స్వింగ్స్ కి బ్రేక్ వేస్తాయి.

క్యాబేజీ పచ్చడి, పెరుగు, జున్నులాంటి ప్రొ-బయోటిక్స్ ఎక్కువగా ఉండే ఫుడ్ తినడం వల్ల డిప్రెషన్ నుంచి బయటపడొచ్చు. అలాగే యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్, మెగ్నీషియం ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్స్ తిన్నా మూడ్ స్వింగ్స్ దరిచేరవు. ఇవి మెనోపాజ్ మూడ్ స్వింగ్స్, ప్రి మెనుస్ట్రువల్ సిండ్రోమ్ ని కూడా కంట్రోల్ చేస్తాయి.

అన్ని రకాల కూరగాయలు, ధాన్యాల్లో హెల్దీ కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. ఇవి మైండ్?ని కామ్ చేస్తాయి. వీటిల్లోని సెరటోనిన్ అనే మూడ్ బూస్టర్ డిప్రెషన్ నుంచి బయటపడేస్తుంది. పసుపులో కొంచెం బ్లాక్ పెప్పర్ ఒక టేబుల్ స్పూన్ కొబ్బరి నూనె లేదా నెయ్యి కలుపుకుని తాగినా బ్రెయిన్ డిజార్డర్స్ నుంచి బయటపడొచ్చు..

### ఇవి తినొద్దు

డిప్రెషన్ లో ఉన్నప్పుడు చక్కెర శాతం ఎక్కువగా ఉండే ఫుడ్ జోలికి అస్సలు వెళ్లకూడదు. మరీ ముఖ్యంగా వైట్ బ్రెడ్స్? కి దూరంగా ఉండాలి. ఇవి వెంటనే బ్లడ్? లో షుగర్ లెవల్స్? ను పెంచుతాయి. అలాగే కెఫిన్ ఎక్కువగా ఉండే కాఫీలు తాగకూడదు. ఇవి నిద్రని దూరం చేసి మూడ్ స్వింగ్స్ ని మరింత పెంచుతాయి. డిప్రెషన్? లో ఉన్నప్పుడు బ్యాలెన్స్ డైట్ ఫాలో అవ్వాలి



# రెటీనా మీద వయసు దెబ్బ

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు.

స్నేహితుడు ఎదురుగానే ఉంటాడు. కానీ ముఖమే స్పష్టంగా కనిపించదు. పుస్తకం, పత్రికను చూస్తూనే ఉంటాం. కానీ అక్షరాలే కనిపించవు. వృద్ధాప్యంతో ముడిపడిన మాక్యులా క్షీణత (ఏఎండీ) ఇలాగే ఇబ్బంది పెడుతుంది. లోలోపలే చూపును కొల్లగొడుతుంది. మనదేశంలో అంధత్వానికి దారితీస్తున్న సమస్యల్లో శుక్లాలు, నీటికాసులు, డయాబీటిక్ రెటినోపతీ తర్వాత స్థానం దీనిదే. ఇది పూర్తిగా నయం కాకపోవటం ఆందోళనకరం. కానీ తగు చికిత్సతో ముదరకుండా చూసుకోవచ్చు. చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. కంట్లోకి కాంతి ప్రవేశించటం ద్వారానే సమస్త ప్రపంచం కనిపిస్తుంది. కంటి వెనకాల ఉండే రెటీనా చేసే పని ఇదే. దీని మధ్య భాగమే మాక్యులా. ఇది రెటీనాలో 2% మాత్రమే ఆక్రమిస్తుంది గానీ మెదడులో చూపునకు సంబంధించి పనుల్లో 50% పాలు పంచుకుంటుంది. రెటీనా మిగతా భాగం మొత్తం దృశ్యాన్ని చూపిస్తే.. మాక్యులా స్పష్టమైన చూపును ప్రసాదిస్తుంది. ఉదాహరణకు- పుస్తకం ముందేసుకున్నామనుకోండి. చూడటానికి మొత్తం పుస్తకమంతా కనిపిస్తుంది గానీ చదువుతున్నప్పుడు అక్షరాల మీదే దృష్టి సారిస్తాం కదా. అవి స్పష్టంగా కనిపించటానికి తోడ్పడేది మాక్యులానే. రంగురంగుల దృశ్యాలు సవివరంగా కనిపించటానికి తోడ్పడే కోన్స్ కణాలూ దీనిలోనే పెద్ద మొత్తంలో ఉంటాయి. అందుకే దీనికి రక్త ప్రసరణా ఎక్కువ అవసరమవుతుంది. వయసు మీద పడుతున్నకొద్దీ ఇది క్షీణిస్తూ రావటమే సమస్యగా పరిణమిస్తుంది. అందుకే దీన్ని ఏజ్ రిలేటెడ్ మాక్యులా డీజనరేషన్ (ఏఎండీ లేదా ఏఆర్ఎండీ) అంటారు.

### ఏంటీ సమస్య?

రెటీనాలో పది పొరలుంటాయి. అన్నింటికన్నా వెనక ఉండేది రెటినల్ పిగ్మెంట్ ఎపిథిలియం (ఆర్పీఈ). దీని ముందుభాగంలోనే రాడ్స్, కోన్స్ కణాలుంటాయి. తక్కువ కాంతికి స్పందించే రాడ్స్ రాత్రి చూపునకు తోడ్పడతాయి. ప్రకాశవంతమైన కాంతికి స్పందించే కోన్స్ కణాలు పగటి దృశ్యాలకు కీలకం. మాక్యులా క్షీణతలో కోన్స్ దెబ్బతింటాయి కాబట్టి దృశ్యక్షేత్రంలో మధ్య భాగం మసకబారుతుంది. చుట్టుపక్కల దృశ్యాలు మాత్రం బాగానే కనిపిస్తాయి. ఉదాహరణకు- ముల్లులతో కూడిన గడియారం వంక చూస్తున్నారనుకోండి. అంకెలు కనిపిస్తుంటాయి గానీ ముల్లులు కనిపించవన్నమాట. రంగులూ అంత స్పష్టంగా కనిపించవు.

### రెండు రకాలు

మాక్యులా క్షీణతలో పొడి (డ్రై), తడి (వెట్) అని రెండు రకాలున్నాయి. సాధారణంగా 90% మందిలో పొడి రకమే కనిపిస్తుంది. మిగతా 10 శాతం మందిలో తడి రకం కనిపిస్తుంది. పొడి రకం నెమ్మదిగా ముదురుతూ వస్తుంది. అందువల్ల క్రమంగా చూపు తగ్గుతూ వస్తుంది. అదే తడి రకంలో ఉన్నట్టుండి చూపు తగ్గుతుంది.

**పొడి రకం:** రక్త ప్రసరణ తగ్గటం, వాపు ప్రక్రియ (ఇన్ఫ్లమేషన్) ప్రేరేపితం కావటం వల్ల ఆర్పీఈ కణాలు దెబ్బతినొచ్చు. వృద్ధాప్య ప్రక్రియలో భాగంగానూ ఇవి క్షీణించొచ్చు. దీంతో అక్కడ పసుపుపచ్చ ముద్దలు (డ్రుసెన్స్) ఏర్పడతాయి. మాక్యులా క్షీణతకు బీజం ఇవే. డ్రుసెన్స్ క్రమంగా ఒకదాంతో మరోటి కలుస్తూ రావటం వల్ల చూపు తగ్గటం ప్రారంభమవుతుంది. మొదట్లో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. మధ్యస్థ దశలో చీకట్లో సరిగా కనిపించకపోవచ్చు. తుది దశలో లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. మరోవైపు షడ్భుజి ఆకారంలో ఉండే ఆర్పీఈ కణాల అమరిక మారిపోయి, చిందరవందరగా అవుతాయి. ఇవి ఒకదాని మీదికి మరోటి చేరినప్పుడు మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. అనంతరం కణాలు చనిపోవటం వల్ల ఆ భాగం నునుపుగా అవుతుంది. దీంతో అదంతా తెల్లగా అవుతుంది. ఈ స్థితిలో చాలావరకూ చూపు దెబ్బతిని పోతుంది.

**తడి రకం:** ఆర్పీఈ కణాలు చనిపోవటం వల్ల అక్కడ మరమ్మతు ప్రక్రియ మొదలవుతుంది. దీనికి రక్తాన్ని సరఫరా చేయటానికి కొత్త రక్తనాళాలు పుట్టుకొస్తాయి. కాకపోతే ఇవి చిట్లటం.. వీటిల్లోంచి ద్రవం, రక్తం లీక్ కావటమే సమస్యగా పరిణమిస్తుంది. లీక్ అయిన రక్తం గూడుకట్టి హఠాత్తుగా చూపు తగ్గిపోతుంది.

### లక్షణాలు, సంకేతాలు

మాక్యులా క్షీణతలో చూపు నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది. చివరికి పూర్తిగా చూపు పోతుంది. తొలిదశలో వస్తువులు వంకరగా.. చిన్నగా లేదా పెద్దగా కనిపిస్తుంటాయి (మెటామార్ఫా ప్సియా). సమస్య ముదురుతున్నకొద్దీ మధ్యభాగంలోని దృశ్యాలు మసక బారుతూ వస్తాయి (స్కోటోమా). తడిరకంలో మధ్యలోని దృశ్యాలు కనిపించటం హఠాత్తుగా ఆగుతుంది.

చీకటి గదిలోకి వెళ్లినప్పుడు కళ్లు ఆ వెలుగుకు అలవాటు పడటానికి ఎక్కువ సమయం పట్టటం.

రంగులు సరిగా కనిపించకపోవటం. అంతా నలుపు, తెలుపు మాదిరిగా కనిపించటం.

వస్తువుల అంచులు స్పష్టంగా తెలియక పోవటం.

పడుకున్నప్పుడు కంట్లో లైట్లు వెలుగుతున్నట్టు అనిపించటం.

కంటి ముందు ఏవో తిరుగుతున్నట్టు, కదులు తున్నట్టు భ్రాంతి కలగటం.

అందరికీ అన్ని లక్షణాలు ఉండాల్సిన పనిలేదు. కొందరికి కొన్నే ఉండొచ్చు. ఇలాంటివి గమనిస్తే మాక్యులా క్షీణించి ఉండొచ్చని అనుమానించాలి.

### నిర్ధారణ ఎలా?

మాక్యులా క్షీణతను గుర్తించటానికి లక్షణాలే కీలకం. దీన్ని అనుమానిస్తే ముందుగా చూపు ఎలా ఉంది? రంగులు కనిపిస్తున్నాయా? లేదా? అనేవి పరీక్షిస్తారు. ఆమ్స్లర్ గ్రిడ్ పరీక్ష కూడా చేస్తారు. ఇందులో అడ్డం, నిలువు గీతలతో కూడిన గ్రిడ్ను చూడమంటారు. మామూలుగానైతే గీతలు తిన్నగా కనిపించాలి. కానీ ఏఎండీ గలవారిలో గ్రిడ్ మధ్యలో గీతలు చెదిరిపోయినట్టుగా, వంకరటింకరగా కనిపిస్తాయి. అనంతరం కళ్లలో చుక్కల మందు వేసి, రెటీనా విప్పారిన తర్వాత.. ఆప్తల్మోస్కోపీ, స్లిట్ల్యాంప్ పరీక్షలు చేస్తారు. వీటితో చాలావరకూ సమస్య బయటపడుతుంది.

ఓసీటీ: మాక్యులా క్షీణతను నిర్ధారించటానికి ఆక్యులర్ కొహెరెన్స్ టోమోగ్రామ్ (ఓసీటీ) పరీక్ష కీలకం. ఇదే ప్రామాణికం. ఇది 3డీలో రెటీనా చిత్రాలు తీస్తుంది. ఇందులో కణాలు చనిపోయినచోట రెటీనా పలుచగా అవటం, కొత్త రక్తనాళాలు ఏర్పడటం, రక్తం గూడు కట్టడం వంటి మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. దీంతో సమస్య ఎక్కడుందో, ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తాయి. ఇప్పుడు యాంజియోగ్రామ్తో కూడిన ఓసీటీ పరీక్ష (ఓసీటీఏ) కూడా అందుబాటులో ఉంది. ఇది రెటీనాలోని పొరలను విడివిడిగా చిత్రాలు తీసి చూపిస్తుంది. దీంతో సమస్య మరింత స్పష్టంగా బయటపడుతుంది.

ఫ్లోరోసీన్ యాంజియోగ్రఫీ: ఓసీటీతోనూ సమస్య స్పష్టంగా తేలకపోతే ఇది అవసరమవుతుంది. ఇందులో సూది సాయంతో రక్తనాళం ద్వారా వర్ణద్రవ్యాన్ని పంపించి, ఫండస్ కెమెరాతో వేగంగా రెటీనా చిత్రాలు తీస్తారు. కొత్త రక్తనాళాలు ఎక్కడ లీక్ అవుతున్నాయి? ఎంత రక్తం లీక్ అవుతోంది? వంటి వివరాలు తెలుస్తాయి. ఇది జబ్బును నిర్ధరించటానికే కాకుండా.. లేజర్ చికిత్సతో లీక్ అవుతున్న రక్తనాళాలను మూసేయటానికీ వీలు కల్పిస్తుంది.

ముప్పు కారకాలు ఇవీ

వయసు: ప్రధాన కారణం ఇదే. యాభై ఏళ్ల లోపువారిలో మాక్యులా క్షీణించే అవకాశం చాలా తక్కువ. అదే 50-60 ఏళ్ల వయసువారిలో ప్రతి 200 మందిలో ఒకరికి క్షీణించొచ్చు. 60-70 ఏళ్లవారిలో ప్రతి వంద మందిలో ఒకరికి.. 70-80 ఏళ్లవారిలో వంద మందిలో ఇద్దరికి తలెత్తే అవకాశముంది. అదే 80 ఏళ్లు దాటితే ప్రతి వంద మందిలో 12 మందికి రావొచ్చు.

**చర్మం రంగు:** అదృష్టం కొద్దీ పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మనకు మాక్యులా క్షీణత ముప్పు తక్కువ. ఎందుకంటే ఇది ముదురు, నలుపు చర్మం గలవారికన్నా తెల్ల చర్మం గలవారికి ఎక్కువగా వస్తుంది.

**పొగ తాగటం:** ఈ అలవాటు గలవారికి ఆరు రెట్లు ఎక్కువగా మాక్యులా క్షీణించే అవకాశముంది.

**ఇతర కారణాలు:** అధిక రక్తపోటు నియంత్రణలో లేకపోవటం, రక్తనాళాల్లో కొవ్వు పూడికలు ఏర్పడటం, చెడ్డ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, ఊబకాయం, కొవ్వు పదార్థాలు.. ముఖ్యంగా మాంసాహారం ఎక్కువగా తినటం, ఎండలో ఎక్కువగా తిరగటం, జన్యువుల వంటివీ కారణం కావొచ్చు.

### చికిత్స ఏంటి?

పొడి మాక్యులా క్షీణతను పూర్తిగా నయం చేయలేం. కానీ ముదరకుండా చూడొచ్చు. ఇందుకు పోషకాల చికిత్స మేలు చేస్తుంది. విటమిన్ సి, విటమిన్ ఇ, జింక్, రాగి, ల్యూటిన్, జియోగ్జాంతిన్తో కూడిన మాత్రలను రోజుకు ఒకటి చొప్పున ఆరు నెలల పాటు వేసుకోవాల్సి ఉంటుంది.

తడి మాక్యులా క్షీణతకు యాంటీవెజ్ఎఫ్ మందులు బాగా ఉపయోగపడతాయి. వీటిని సూది ద్వారా కంటి లోపలికి ఇస్తారు. ఇవి అసాధారణ రక్తనాళాల సంఖ్యను తగ్గిస్తాయి. ద్రవం, రక్తం ఎక్కువగా లీక్ కాకుండానూ చూస్తాయి. గూడు కట్టిన రక్తాన్ని కరిగిస్తాయి. కొందరికి లేజర్ సాయంతోనూ కొత్త రక్తనాళాలు మూసుకుపోయేలా చేయొచ్చు. దీంతో చూపు పూర్తిగా పోకుండా కాపాడుకోవచ్చు. గూడు కట్టిన రక్తం కరగటం వల్ల అంతకు ముందున్న చూపూ తిరిగి వస్తుంది.

### నివారించుకోవచ్చా?

ముందు నుంచే ఆహార, విహారాల్లో జాగ్రత్తలు పాటిస్తే మాక్యులా క్షీణించకుండా కాపాడుకోవచ్చు. వీటిల్లో అన్నింటికన్నా ముఖ్యమైంది సమతులాహారం తినటం. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. ఆహారంలో విటమిన్ సి, ఇ, ల్యూటిన్, జియాగ్జాంతిన్, జింక్, రాగితో కూడిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

మాంసాహార కొవ్వు పదార్థాలు పరిమితం చేసుకోవాలి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలతో కూడిన చేపలు వంటివి తినటం మంచిది.

సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చొద్దు. ఒకవేళ అలవాటుంటే మానెయ్యాలి.

ఎక్కువగా ఎండలో తిరిగేవారు యూవీ ప్రొటెక్టెడ్ కళ్లద్దాలు ధరించాలి.

బరువు అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయం, బొజ్జ తగ్గించుకోవాలి. 80 ఏళ్లు దాటినవారు ఓసీటీ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరైనా మాక్యులా క్షీణత గలవారుంటే సంతానాన్ని కనే ముందు జన్యు కౌన్సెలింగ్ తీసుకోవాలి.

# వార్-2 ఎఫెక్ట్.. ఇక అవి ఆపేయాల్సిందే



జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ 'వార్-2' అతడికి ఉత్తరాదిన మంచి ఫాలోయింగ్ తెచ్చి పెడుతుందని, మార్కెట్‌ను విస్తరిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అభిమానులు. కానీ ఆ చిత్రం బాక్సాఫీస్ దగ్గర దారుణంగా బోల్తా కొట్టింది. ఎన్టీఆర్‌కు తిరుగులేని ఫాలోయింగ్ ఉన్న తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమా ప్రభావం చూపలేకపోయింది. హిందీలో హృతిక్ స్టార్ పవర్ వల్ల ఓ మోస్తరుగా ఆడింది. ఇంకా థియేటర్లలో ఉన్నప్పటికీ.. ఈ సినిమా ఫైనల్ రిజల్ట్ డిజాస్టర్ అనడంలో సందేహాలేమే లేవు. ఓ భారీ, క్రేజీ ప్రాజెక్టుతో బాలీవుడ్లోకి తారక్ ఇవ్వాలనుకోవడం మంచి ఆలోచనే. యశ్ రాజ్ ఫిలిమ్స్, అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్.. ఈ కాంబినేషన్ సూపరే. కానీ తారక్ ఎంచుకున్న జానర్, టైమింగ్ పెద్ద మైనస్ అయ్యాయి.యశ్ రాజ్ ఫిలిమ్స్ బేనర్ అంటే స్పై థ్రిల్లర్లకు కేరాఫ్ అడ్రస్. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్.. అంటూ ఒక కేటగిరీ పెట్టి మరీ వాళ్లు ఈ జానర్లో సినిమాలు తీస్తున్నారు. ఐతే ఏక్ థా టైగర్, వార్, పఠాన్ సినిమాల వరకు బండి బాగానే నడిచింది. ప్రేక్షకులు ఈ భారీ యాక్షన్ సినిమాలను బాగా ఆదరించారు. కానీ మొదట్లో కొత్తగా, ఎగ్జైటింగ్‌గా ఉన్నది ఏదైనా తర్వాత మొహం మొత్తడం మామూలే. కథలు మార్చకుండా ఇటు అటు తిప్పి భారీ యాక్షన్ జోడించి సినిమాలు తీస్తుండడంతో జనాలకు చిరాకు వచ్చేసింది. టైగర్-3 సినిమాను అలాగే తిరస్కరించారు. పాకిస్థాన్ నుంచి ఇండియాకు ముప్పు వాటిల్లడం.. హీరో రంగంలోకి దిగి శత్రు దేశం మిషన్‌ను భగ్నం చేయడం.. ఇలాంటి కథలు బాలీవుడ్లో లెక్కకు మిక్కిలి తెరకెక్కాయి. ఓవైపు యశ్ రాజ్ వాళ్లు, ఇంకోవైపు వేరే నిర్మాణ సంస్థలు ఇవే కథలు తీసి తీసి జనాలకు మొహం మొత్తేలా చేశారు. గత ఏడాది బడేమియా చోటేమియా, ఫైటర్ లాంటి సినిమాలు కూడా జనాల తిరస్కారానికి గురయ్యాయి. ఇలాంటి టైంలో 'వార్-2' సైతం అదే అరిగిపోయిన కథతో తెరకెక్కడం, రవ్వంతైనా కొత్తదనం లేకపోవడం, ఇలాంటి భారీ యాక్షన్ ఘట్టాలు చాలా సినిమాల్లో చూసి ఉండడంతో సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాకు వచ్చిన ఫలితం చూశాక.. ఇక యశ్ రాజ్ వాళ్లు స్పై యూనివర్స్‌ను మూసేయక తప్పేలా లేదు.



సుప్రీత వార్డ్‌రోబ్ మీకు కావాల్సినవన్నీ



రెబా మోనికా జాన్ యొక్క ఫ్యాషన్ అలలు సృష్టిస్తోంది

# జాన్వీ మినీ స్కర్ట్‌తో గుండె జారి గల్లంతు..!

జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి సంవత్సరాలు గడుస్తోంది. ఇప్పటి వరకు ఆమె నటించిన ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోలేదు. వందల కోట్ల వసూళ్లు సాధించిన సినిమాలు కూడా లేవు. హిందీలో ఈమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతూనే ఉన్నాయి. ఇటీవల కూడా ఈమె నటించిన హోమ్ బౌండ్ సినిమా సైతం ఆశించిన స్థాయిలో అలరించలేదు. సాధారణంగా హీరోయిన్స్ వరుస సినిమాలతో ఫ్లాప్ ను చవిచూస్తే కెరీర్ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. జాన్వీ కపూర్ మాత్రం ఇన్నాళ్లుగా ఫ్లాప్స్ పడుతున్నా కెరీర్‌లో ముందుకు సాగుతూనే ఉంది. బాలీవుడ్‌లో ఏడాదికి కనీసం ఒకటి రెండు సినిమాల చొప్పున విడుదల చేస్తూ వస్తుంది. ఇదే సమయంలో టాలీవుడ్‌లో దేవర సినిమాలో నటించింది, ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వెంటనే పెద్ది సినిమాలోనూ ఎంపిక అయింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ సినిమాలో జాన్వీ నటించడం చాలా స్పెషల్‌గా చెప్పుకోవచ్చు.

**సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ అందాల ఆరబోత**

శ్రీదేవి నట వారసురాలిగా ఎంట్రీ ఇచ్చినప్పటికీ తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కించుకోవడం ద్వారా జాన్వీ కపూర్ ఇండస్ట్రీలో ఉండగలుగుతుంది. సినిమాలు హిట్ కాకున్నా జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో షేర్ చేసే అందమైన ఫోటోలు, వీడియోల కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తద్వార జాన్వీ కపూర్ కు ఎప్పటికప్పుడు ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో చాలా మంది నటన ప్రతిభ, అదృష్టం, సినిమాలు హిట్ కావడం వల్ల వరుస సినిమాలు చేస్తున్నారు, కానీ జాన్వీ కపూర్ మాత్రం సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా పాపులారిటీ దక్కించుకుని సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతుంది. ఈ విషయాన్ని ఆమె ఫ్యాన్స్ కూడా చాలా మంది ఒప్పుకుంటారు. జాన్వీ కపూర్ హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది.




**మినీ స్కర్ట్ లో జాన్వీ కపూర్ అందం**

తాజాగా జాన్వీ కపూర్ మరో వీడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో జాన్వీ కపూర్ ఇలా పొట్టి డ్రెస్‌లో కనిపించింది. వైట్ కలర్ టీ షర్ట్ ధరించి, నడుము కొంత కనిపించే విధంగా చేసి, ఆరెంజ్ కలర్ మినీ స్కర్ట్ ధరించింది. విభిన్నమైన ఆ మినీ స్కర్ట్ వద్ద సన్నని వడ్డానంను సైతం పెట్టడంతో జాన్వీ కపూర్ చూపు తిప్పనివ్వడం లేదు. జాన్వీ కపూర్ ఇంత అందంగా ఉండటం వల్లే ఆమెకు వరుస ఆఫర్లు వస్తున్నాయి అంటున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ తన అందంతో స్టార్ హీరోయిన్స్‌కి పోటీగా నిలిచింది. ఇప్పుడు ఆమె మరింత అందంగా కనిపిస్తుందని, సినిమాల్లో హిట్స్ పడితే ముందు ముందు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ లో ముందు వరుసలో నిలిచినా ఆశ్చర్యం లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.

**పరమ్ సుందరి రెయిన్ సాంగ్**

ప్రస్తుతం జాన్వీ కపూర్ పరమ్ సుందరి సినిమా ప్రమోషన్‌లో బిజీగా ఉంది. గత రెండు మూడు వారాలుగా పరమ్ సుందరి కోసం జాన్వీ కపూర్ ఎక్కని గడప లేదు, తొక్కని గడప లేదు అన్నట్లుగా ప్రమోషన్ చేస్తుంది. సిద్దార్థ్ మల్హోత్ర హీరోగా నటించిన పరమ్ సుందరి సినిమాకు ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. పరమ్ సుందరి సినిమాలో ఉన్న భీగీ సారి పాట తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టి అటు మళ్లింది. యూట్యూబ్ ను షేక్ చేసిన ఆ పాట వెండి తెరపై చూస్తామా అని ప్రేక్షకులు అనుమానం వ్యక్తం చేశారు. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాలో ఆ పాట ఉందని తేలింది. ఆ పాట కారణంగా యూ/ఏ సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరిగింది. ఆ పాట ఉంటే ఖచ్చితంగా మంచి ఓపెనింగ్స్ వస్తాయని అంతా విశ్వసిస్తున్నారు.